Follow: @ANNTELUGU
18-01-2026
ANN తెలుగు
# మహా పత్రిక
ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 23 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## బెంగాల్‌కు టైమొచ్చింది

### మార్పు రావాలి.. బీజేపీ కావాలి.. మోదీ పిలుపు

**మహా :** ప్రధాని నరేంద్ర మోదీ పశ్చిమబెంగాల్ పర్యటనలో కొత్త నినాదం ఇచ్చారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ గెలుపు తరువాత బెంగాల్ వంతు వచ్చిందని అన్నారు. బీజేపీ కావాలి.. మార్పు రావాలి అంటూ ప్రధాని కొత్త నినదించారు. హౌరా - గౌహతి మధ్య నడిచే మొదటి వందే భారత్ స్లీపర్ రైలును ప్రధాని మోదీ ప్రారంభించారు అనంతరం మాల్డా లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై తీవ్ర విమర్శలు చేశారు. టీఎంసీ అంటే అవినీతి, హింస, బుజ్జగింపు రాజకీయాల పార్టీ అనే విషయం స్పష్టమైందన్నారు. బెంగాల్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకుంటుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని ప్రజలకు అందకుండా టీఎంసీ ప్రభుత్వం అడ్డుకుంటుందని తీవ్ర విమర్శలు చేశారు. పశ్చిమ బెంగాల్ అభివృద్ధి చెందాలంటే, ప్రజలకు సంక్షేమ పథకాలు చేరాలంటే రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావాలని మోదీ తెలిపారు.

**టాప్ న్యూస్**



### సికింద్రాబాద్ అస్తిత్వం దెబ్బతీయొద్దు

- మేం అధికారంలోకి వస్తే సికింద్రాబాద్ జిల్లా
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

02



### మల్కాజిగిరిని సికింద్రాబాద్‌లో కలపాలనడం సరికాదు

- మల్కాజిగిరిని టచ్ చేస్తే ఊరుకోం
- మల్కాజిగిరిని కార్పొరేషన్ చేయాలి
- తలసాని ఆందోళన ద్వంద్వప్రమాణాలకు నిదర్శనం
- ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు

02

### సైలెంట్‌గా దెబ్బకొట్టిన ఇండియా

- అమెరికా పప్పులపై 30% టారిఫ్స్




02



### అమిత్ షాతో ఈటల భేటీ


**హైదరాబాద్, మహా:** కేంద్రహోంశాఖా మంత్రి అమిత్ షాతో మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ భేటీ అయ్యారు. రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులను అమిత్ షాకు వివరించారు. తెలంగాణలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు, ప్రభుత్వం తీరు, పార్టీ పరిస్థితులపై నేతల మధ్య చర్చ జరిగినట్లు తెలిసింది.



### పురుషులకు ఫ్రీబస్

**తమిళనాడులో ఎన్నికల హామీలు**

**మహా:** ప్రస్తుతం సిటీ బస్సుల్లో మహిళలకు మాత్రమే ఉచిత ప్రయాణ వెసులుబాటు ఉన్నదని, కానీ తమ పార్టీ అధికారంలోకి వస్తే ఇకపైన పురుషులకూ కూడా ఫ్రీ జర్నీ సౌకర్యాన్ని కల్పిస్తామని అన్నాడీఏంకే ప్రధాన కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి ప్రకటించారు. రేషను కార్డులున్న ప్రతీ కుటుంబానికి నెలకు రూ. 2 వేల చొప్పున ఇస్తామని అన్నాడీఎంకే ప్రకటించింది. ప్రతి నెలా క్రమం తప్పకుండా బ్యాంకు ఖాతాలోనే నగదుజమ అవుతుందని ఎన్నికల మేనిఫెస్టోలో ఆ పార్టీ పేర్కొంది. ఫ్రీ హామీలకు పెట్టింది పేరైన తమిళనాడులో ఇపుడు మరిన్ని కొత్త హామీలు పుట్టుకొస్తున్నాయి.




### ఎన్నికలు వీటికే...

రాష్ట్రంలో గడువు ముగిసిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్లకు ఎన్నికలు జరుగుతాయి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు ఈసీ ప్రకటించింది. ఇందులో 25,62,369 మంది పురుష ఓటర్లు, 26,80,014 మంది మహిళా ఓటర్లు ఉండగా 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. పట్టణ స్థానిక సంస్థల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన గణాంకాల ప్రకారం నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు ఉన్నారు. అత్యల్పంగా 1,34,775 మంది ఓటర్లు కొత్తగూడెం కార్పొరేషన్‌లో ఉన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికంగా 1,43,655 మంది ఓటర్లు ఉన్నారు. అమరచింత మున్సిపాలిటీలో అత్యల్పంగా 9,147 మంది ఓటర్లు మాత్రమే ఉన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీలోనూ ఓటర్లు ఎక్కువగానే ఉన్నారు. 1,08,848 మంది ఓటర్లు ఉండగా.. ఇందులో 56,664 మంది మహిళలు ఉన్నారు.

# మునిసిపల్ సైరన్

### కార్పోరేషన్లు - రిజర్వేషన్

- గ్రేటర్ హైదరాబాద్ - జనరల్ మహిళ
- గ్రేటర్ వరంగల్ - జనరల్
- కరీంనగర్ - బీసీ జనరల్
- కొత్తగూడెం కార్పొరేషన్- ఎస్టీ జనరల్
- రామగుండం కార్పొరేషన్- ఎస్సీ జనరల్
- మహబూబ్‌నగర్ కార్పొరేషన్ - బీసీ మహిళ
- నల్గొండ కార్పొరేషన్-మహిళా జనరల్
- నిజామాబాద్ కార్పొరేషన్ - జనరల్ మహిళ
- మంచిర్యాల కార్పొరేషన్- బీసీ జనరల్
- ఖమ్మం కార్పొరేషన్- జనరల్ మహిళ

### గ్రేటర్ హైదరాబాద్ మేయర్ జనరల్ మహిళకే

వరంగల్ ఒక్కటే జనరల్.. బీసీకి కరీంనగర్

మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్‌ల రిజర్వేషన్లు ఖరారు

121 మున్సిపాలిటీల్లో 5 ఎస్టీ, 17 ఎస్సీ, 38 బీసీలకు

19న షెడ్యూల్ ప్రకటించే అవకాశం

**హైదరాబాద్, మహా :**

తెలంగాణలో మునిసిపల్ ఎన్నికల నగారా మోగనుంది. ఎన్నికల దిశగా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల ప్రక్రియలో అసలు ఘట్టం రిజర్వేషన్ల ప్రక్రియను డిసైడ్ చేసింది. కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్‌ల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. మొత్తం 121 మున్సిపాలిటీల్లో 5 ఎస్టీ, 17 ఎస్సీలకు కేటాయించగా 38 పీఠాలను బీసీలకు కేటాయించారు. కీలకమైన హైదరాబాద్ మేయర్ పీఠాన్ని మహిళా జనరల్ కు కేటాయించగా గ్రేటర్ వరంగల్ ను జనరల్ గా నిర్ణయించారు. కరీంనగర్ కార్పొరేషన్ బీసీ జనరల్, కొత్తగూడెం కార్పొరేషన్ ఎస్టీ జనరల్, రామగుండం కార్పొరేషన్ ఎస్సీ జనరల్‌కు కేటాయించారు. నల్గొండ కార్పొరేషన్‌మహిళా జనరల్, నిజామాబాద్ కార్పొరేషన్ మహిళా జనరల్, మహబూబ్‌నగర్ కార్పొరేషన్ బీసీ మహిళ, మంచిర్యాల కార్పొరేషన్ బీసీ జనరల్, ఖమ్మం కార్పొరేషన్‌మహిళా జనరల్‌గా కేటాయించారు.

మిగతా 2లో

# అడవిలో రాష్ట్ర కేబినెట్

**తెలంగాణ రాజకీయ చరిత్రలోనే చారిత్రాత్మకం**

### ముఖ్యమంత్రి రేవంత్ మార్క్

చర్చకు 15 అంశాలు.. మూడువేల మంది పోలీసులతో భద్రత

**(హైదరాబాద్ -మహా)**

రాష్ట్ర సచివాలయమే అడవిలోకి నడిచొస్తోంది. ప్రసిద్ధ మేడారం వేదికగా.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ జరగని రీతిలో తొలిసారి అడవుల మధ్య రాష్ట్ర క్యాబినెట్ సమావేశం జరుగుతోంది. ప్రజాపాలన పేరుతో తనదైన మార్క్ వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దశాబ్దాలుగా సాగుతున్న మేడారం జాతరపై చరిత్రలో ఎవరూ వేయని ముద్ర వేశారు. మేడారం ఆలయ ప్రగతికి సంప్రదాయబద్ధంగా శ్రీకారం చుట్టి వావ్ అనిపించారు. ఒకప్పుడు మావోయిస్టుల కదలికలు ముమ్మరంగా ఉన్న ప్రాంతంలో మంత్రివర్గ సమావేశం నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయం ఆసక్తిని రేకెత్తిస్తున్నది. రాష్ట్రంలో మావోయిస్టుల సమస్య లేదన్న సంకేతాన్ని ఇవ్వడానికే ఇక్కడ సమావేశం పెట్టాలని నిర్ణయించుకున్నదా?.. లేక రాష్ట్రంలో శాంతిభద్రతలు భేషుగ్గా ఉన్నాయని చెప్పదల్చుకున్నదా?.. లేక మంత్రులు, అధికారులందరికీ మేడారం జాతర దర్శనం కల్పించే ఉద్దేశమా?... ఇలాంటి అనేక రకాల చర్చలకు ప్రభుత్వ నిర్ణయం తావిచ్చింది. ముఖ్యమంత్రి మొదలు మొత్తం మంత్రివర్గం, అన్ని శాఖల అధికారుల బృందం క్యాబినెట్ భేటీకి



హాజరవుతుండడంతో పోలీసులు మూడు రోజుల నుంచే పరిసర ప్రాంతాలను కూంబింగ్ చేస్తూ జల్లెడ పడుతున్నారు. క్యాబినెట్ భేటీకి సుమారు మూడు వేల మంది పోలీసు భద్రత

మిగతా 2లో

### అడుగడుగునా నిఘా

మేడారం జాతర ఏర్పాట్లు ప్రారంభం కావడంతో దాదాపు రెండు కోట్ల మంది ఆదివాసీ భక్తులు వస్తారనే అంచనాతో రాష్ట్ర ఇంటెలిజెన్స్ వర్గాలు అప్రమత్తమయ్యాయి. దీనికి తోడు ఇప్పుడు స్టేట్ క్యాబినెట్ భేటీ జరుగుతుండడంతో నిఘా వర్గాలు మరింత అలర్ట్ అయ్యాయి. నాలుగైదు రోజుల ముందు నుంచే గ్రేహౌండ్స్, యాంటీ నక్సల్ బలగాలు అటవీ ప్రాంతంలో కూంబింగ్ కొనసాగిస్తున్నట్లు నిఘా వర్గాల ద్వారా తెలిసింది. ఏ చిన్న కదలిక వచ్చినా ఇంటెలిజెన్స్ వర్గాలు వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. రాష్ట్ర పరిపాలనా వ్యవస్థ మొత్తం మేడారంలో మకాం వేస్తున్నందున ఏ చిన్న సంఘటన జరిగినా అది పెను ప్రమాదానికి దారితీస్తుందనే పకడ్బందీ ఆలోచనతో ఊహకు అందని తీరులో పోలీసుల నిఘా కొనసాగుతున్నది. క్యాబినెట్ భేటీ జరిగే హరిత ప్లాజా భవనంతో పాటు మంత్రులు బసచేసే తాత్కాలిక టెంట్లు, పరిసర ప్రాంతాలన్నీ నిఘా నీడలోకి వెళ్ళాయి.

## ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి

**భద్రాచలం:** ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లా, ఇంద్రావతి నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఒక మహిళతో సహా నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. మావోయిస్టు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్, వ్యూహకర్త మోంగు పాపారావు మావోయిస్టులతో సమావేశం నిర్వహించారనే సమాచారంతో బలగాలు అప్రమత్తం అయ్యాయి. దాదాపు 500 మంది మావోయిస్టులను చుట్టుముట్టారు. బలగాలను గుర్తించిన మావోలు కాల్పులు జరపడంతో బలగాలు ఎదురు కాల్పులు జరిపాయి. ఈ ఎదురు కాల్పుల్లో డివిసిఎం సభ్యుడు దిలీప్ వేడ్జా, ఒక మహిళా మావోయిస్టుతో సహా నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. శనివారం ఉదయం నుంచి జరిగిన ఎదురు కాల్పుల్లో పాపారావు తప్పించుకున్నట్లు పోలీస్ అధికా



రులు పేర్కొన్నారు. పాపారావు కోసం ఇంకా అడవులను గాలిస్తున్నట్లు బీజాపూర్ ఎస్ పి జితేంద్ర యాదవ్ తెలిపారు. ఈ ఎన్కౌంటర్ లో పలు ఆయుధాలు లభ్యం అయినట్లు అధికారులు పేర్కొన్నారు.

## పాలమూరును అభివృద్ధి చెందిన జిల్లాగా తీర్చిదిద్దుతా...

> ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు తెచ్చేందుకే ప్రధాని మోదీని కలుస్తున్నా. ఎన్నికలప్పుడే రాజకీయాలు చేస్తాం. తర్వాత ప్రజల కోసం కలిసి పనిచేస్తాం. నాకు ఎవరూ శత్రువులు లేరు. రాజకీయ ప్రత్యర్థులను ఎన్నికల్లోనే ఓడించాను. ఎన్నికల తర్వాత నాకు ఎవరి మీద కోపం లేదు, శత్రుత్వం లేదు. పేదరికం, నిరక్ష్యరాస్యత మాత్రమే మనకు శత్రువులుగా భావిస్తా.
>
> - రేవంత్ రెడ్డి, సీఎం

- వెనుకబడిన జిల్లాగా ఇంకా ఎంతకాలం?
- అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడబోం
- నాకు ఎవరూ శత్రువులు లేరు
- పాలమూరు సభలో సీఎం రేవంత్ రెడ్డి

**మహబూబ్ నగర్, మహా :** ఒకప్పుడు తట్టపని, మట్టి పని, పార పని కోసం వలసలు వెళ్లిన పాలమూరును తెలంగాణలోనే అత్యంత అభివృద్ధి చెందిన జిల్లాగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి తెలంగాణ పర్యటనకు వచ్చే వారు తప్పనిసరిగా పాలమూరు

మిగతా 2లో






### తెలంగాణలో భారీగా ఐపీఎస్‌లు బదిలీ

**20 మంది ఐపిఎస్ లు.. నలుగురు ఐఎఎస్ లకు స్థానచలనం**

**హైదరాబాద్, మహా:** తెలంగాణలో భారీగా ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. 20మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా అభిషేక్ మహంతి నియమితులయ్యారు.

మిగతా 2లో

## మహా జాతరకు మేడారం సిద్ధం

మూడు కోట్ల భక్తుల స్వాగతానికి సర్వం సిద్ధం

రూ.300 కోట్లతో ఆలయ పునరుద్ధరణ

జనవరి 19న సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభం

02

# మునిసిపల్ సైరన్

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జీహెచ్ఎంసీ కార్పొరేషన్‌తో పాటు ఖమ్మం, నల్గొండ, నిజామాబాద్ కార్పొరేషన్లను జనరల్ మహిళకు, గ్రేటర్ వరంగల్ జనరల్ అభ్యర్థికి రిజర్వ్ చేశారు. కీలకమైన రిజర్వేషన్లు ఖరారైన నేపథ్యంలో త్వరలోనే మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు ఎన్నికలు సంఘం ఏర్పాట్లపై దృష్టిపెట్టింది. ఇటీవలనే మున్సిపల్ ఎన్నికల కోసం వార్డులవారీగా ఓటర్ల తుది జాబితాను విడుదల చేసింది.

**మునిసిపాలిటీల రిజర్వేషన్లు ఇవే..**

తెలంగాణలో కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్‌ల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. మున్సిపాలిటీల్లో జనరల్‌కు మొత్తం 61 స్థానాలు కేటాయించారు. జనరల్ 30, మహిళలకు 31 స్థానాలు కేటాయించారు. బీసీలకు మొత్తం 38 మున్సిపాలిటీలను కేటాయించారు.

**మున్సిపాలిటీ రిజర్వేషన్లు**

ఎస్టీ కేటగిరీ
కొల్లూరు: ఎస్టీ (జనరల్)
భూత్పూర్: ఎస్టీ (జనరల్)
మహబూబాబాద్: ఎస్టీ (జనరల్)
కేశసముద్రం: ఎస్టీ (మహిళ)
ఎల్లంపేట్ : ఎస్టీ (మహిళ)

**ఎస్సీ కేటగిరీ**
స్టేషన్‌ఘన్‌పూర్: ఎస్సీ (జనరల్)
చొప్పదండి: ఎస్సీ (మహిళ)
జమ్మికుంట: ఎస్సీ (జనరల్)
హుజురాబాద్: ఎస్సీ (మహిళ)
ఎదులాపురం: ఎస్సీ (మహిళ)
డోర్నకల్: ఎస్సీ (జనరల్)
లక్సింపేట్: ఎస్సీ (జనరల్)
మూడుచింతలపల్లి: ఎస్సీ (జనరల్)
నందికొండ: ఎస్సీ (జనరల్)
మొయినాబాద్: ఎస్సీ (జనరల్)
గడ్డపోతారం: ఎస్సీ (మహిళ)
కోహిర్: ఎస్సీ (జనరల్)
ఇంద్రేశం: ఎస్సీ (మహిళ)
చేర్యాల: ఎస్సీ (మహిళ)
హుస్నాబాద్: ఎస్సీ (జనరల్)
వికారాబాద్: ఎస్సీ (మహిళ)
మోత్కూరు: ఎస్సీ (మహిళ)

**బీసీ కేటగిరి**
ఇల్లెందు: బీసీ (మహిళ)
జగిత్యాల: బీసీ (మహిళ)
జనగాం: బీసీ (జనరల్)
భూపాలపల్లి: బీసీ (జనరల్)
లీజ: బీసీ (జనరల్)
వడ్డేపల్లి: బీసీ(జనరల్)
అలంపూర్: బీసీ (జనరల్)
బిచ్కుంద: బీసీ (జనరల్)
కామారెడ్డి: బీసీ (మహిళ)
బాన్సువాడ: బీసీ (మహిళ)
ఆసిఫాబాద్: బీసీ(జనరల్)
కాగజ్‌నగర్: బీసీ (మహిళ)
దేవరకద్ర: బీసీ (మహిళ)
చెన్నూరు: బీసీ (మహిళ)
మెదక్: బీసీ (మహిళ)
ములుగు: బీసీ (మహిళ)
17: కొల్లాపూర్: బీసీ (మహిళ)
అచ్చంపేట: బీసీ (మహిళ)
నాగర్‌కర్నూల్: బీసీ (జనరల్)
దేవరకొండ: బీసీ (మహిళ)
మద్దూరు: బీసీ (జనరల్)
పెద్దపల్లి : బీసీ (జనరల్)
మంథని: బీసీ (జనరల్)
వేములవాడ: బీసీ (జనరల్)
షాద్‌నగర్: బీసీ (జనరల్)
జిన్నారం: బీసీ (జనరల్)
జహీరాబాద్: బీసీ (జనరల్)
గుమ్మడిదల: బీసీ (జనరల్)
సిద్దిపేట: బీసీ (జనరల్)
గజ్వేల్: బీసీ (మహిళ)
దుబ్బాక: బీసీ (మహిళ)
హుజూర్‌నగర్: బీసీ (జనరల్)
తాండూరు: బీసీ (జనరల్)
పరిగి: బీసీ (మహిళ)
కొత్తకోట: బీసీ (మహిళ)
ఆత్మకూరు: బీసీ (మహిళ)
నర్సంపేట: బీసీ (మహిళ)
ఆలేరు: బీసీ (మహిళ)

**అన్‌రిజర్వుడ్**
ఆదిలాబాద్: మహిళ (జనరల్)
అశ్వారావుపేట: మహిళ (జనరల్)
పర్కాల్: అన్‌రిజర్వుడ్
కోరుట్ల: మహిళ (జనరల్)
రాయికల్: అన్‌రిజర్వుడ్
మెట్‌పల్లి: అన్‌రిజర్వుడ్
ధర్మపురి: మహిళ (జనరల్)
గద్వాల: మహిళ (జనరల్)
ఎల్లారెడ్డి: అన్‌రిజర్వుడ్
సత్తుపల్లి: మహిళ (జనరల్)
వైరా: మహిళ (జనరల్)
మధిర: మహిళ (జనరల్)
జడ్చర్ల: అన్‌రిజర్వుడ్
తొర్రూర్: అన్‌రిజర్వుడ్
మరిపెడ: మహిళ (జనరల్)
ఖ్యాతన్‌పల్లి: మహిళ (జనరల్)
బెల్లంపల్లి: మహిళ (జనరల్)
రామాయంపేట: మహిళ (జనరల్)
నర్సాపూర్: మహిళ (జనరల్)
తుప్రాన్: మహిళ (జనరల్)
అలియాబాద్: మహిళ (జనరల్)
కల్వకుర్తి: మహిళ (జనరల్)
చందూరు: అన్‌రిజర్వుడ్
నకిరేకల్: అన్‌రిజర్వుడ్
హాలియా: అన్‌రిజర్వుడ్
మిర్యాలగూడ: మహిళ (జనరల్)
చిట్యాల: మహిళ (జనరల్)
నారాయణపేట: మహిళ (జనరల్)
కోస్గి: అన్‌రిజర్వుడ్
మక్తల్: అన్‌రిజర్వుడ్
ఖానాపూర్: అన్‌రిజర్వుడ్
భైంసా: అన్‌రిజర్వుడ్
నిర్మల్: మహిళ (జనరల్)
భీంగల్: మహిళ (జనరల్)
ఆర్మూర్: మహిళ (జనరల్)
బోధన్: అన్‌రిజర్వుడ్
సుల్తానాబాద్: అన్‌రిజర్వుడ్
సిరిసిల్ల: మహిళ (జనరల్)
శంకరపల్లి: అన్‌రిజర్వుడ్
చేవెళ్ల: అన్‌రిజర్వుడ్
ఇబ్రహీంపట్నం: అన్‌రిజర్వుడ్
42: ఆమన్‌గల్: అన్‌రిజర్వుడ్
కొత్తూర్: అన్‌రిజర్వుడ్
సదాశివపేట: మహిళ (జనరల్)
నారాయణఖేడ్: అన్‌రిజర్వుడ్
ఆందోల్‌జోగిపేట: అన్‌రిజర్వుడ్
సంగారెడ్డి: మహిళ (జనరల్)
ఇస్నాపూర్: మహిళ (జనరల్)
సూర్యాపేట: అన్‌రిజర్వుడ్
తిరుమలగిరి: అన్‌రిజర్వుడ్
కోదాడ: మహిళ (జనరల్)
నేరేడుచర్ల: అన్‌రిజర్వుడ్
కొడంగల్: అన్‌రిజర్వుడ్
వనపర్తి: మహిళ (జనరల్)
అమరచింత: అన్‌రిజర్వుడ్
పెబ్బేరు: అన్‌రిజర్వుడ్
వర్ధన్నపేట: అన్‌రిజర్వుడ్
పోచంపల్లి: అన్‌రిజర్వుడ్
యాదగిరిగుట్ట: మహిళ (జనరల్)
భువనగిరి: మహిళ (జనరల్)
61: చౌటుప్పల్: మహిళ (జనరల్)

## మల్కాజిగిరిని సికింద్రాబాద్‌లో కలపాలనడం సరికాదు



**సికింద్రాబాద్, మహా :** సికింద్రాబాద్ చరిత్ర, గ్లామర్, గొప్పదనానికి నేను వ్యతిరేకం కాదు కానీ మల్కాజిగిరి పేరు మార్చమనడం సరికాదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఇప్పుడు పేరు మార్చాలని అంటున్న వారి నాడు అధికారంలో ఉన్నారని, అప్పుడెందుకు సికింద్రాబాద్ పేరు జిల్లాకు పెట్టమని అడగలేదని నిలదీశారు. నాడు ఎందుకు చేయలేదన్న విషయాన్ని ఇప్పుడు ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని దెబ్బతీసేందుకు కుట్ర జరుగుతుందంటూ మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ నేతృత్వంలో బీఆర్ఎస్ ఆందోళనలకు దిగడంపై స్పందించిన ఈటల నేతల ద్వంద ప్రమాణాలు సరికాదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా అధికారం చేతిలో ఉందని అడ్డగోలుగా విభజనలు చేస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్లలో కూడా అనేక అవకతవకలు చేశారన్నారు. గత ప్రభుత్వం ఇదే పనిచేసింది ఈ ప్రభుత్వం కూడా అదే పని చేస్తుందని విరుచుకుపడ్డారు. జనాభా మార్చడం, బౌండరీలు మార్చడంతో గెలవాలని ప్రయత్నం చేయడం వృధా ప్రయాస అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే రెండేళ్లయిన మున్సిపాలిటీలలో గ్రామపంచాయతీలలో పాత బకాయిలను చెల్లించలేకపోయిందన్నారు. మా దగ్గర ఒక్క రూపాయి లేదు బ్యాంకు దగ్గరకు అప్పుకు వెళ్దామంటే దొంగల లెక్క చూస్తున్నారని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పారని, నన్ను కోసిన రూపాయి లేదు అంటున్నారన్నారు. కేవలం కేంద్ర ప్రభుత్వ నిధుల కోసమే ఎన్నికలను నిర్వహిస్తున్నారన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేసినా ఇవ్వడానికి డబ్బులు లేవన్నారు. ప్రస్తుతం పట్టణాల్లో వాతావరణం బీజేపీకి అనుకూలంగా ఉందని, బీఆర్ఎస్ అక్కడ లేదు, ఇక్కడా లేదు, వారిది కత్తి కాదు నెత్తి కాదు. వారికి ఓటు వేసినా ఒరిగేది లేదన్నారు. మున్సిపాలిటీలు బాగుపడాలంటే బీజేపీ గెలవాలనే భావన ప్రజల్లో ఉందని, ఎవరెన్ని మాటలు చెప్పిన రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కమలం పార్టీ విజయం సాధిస్తుందని నమ్మకం నాకుందన్నారు.

## సైలెంట్‌గా దెబ్బకొట్టిన ఇండియా

### అమెరికా పప్పులపై 30% టారిఫ్స్

**మహా :** అమెరికా టారిఫ్స్‌కు సైలెంట్‌గా ఇండియా బదులిచ్చింది. అమెరికా పప్పుధాన్యాల ఎగుమతులపై 30% సుంకం విధించింది. నవంబర్ 1 నుంచే ఇది అమల్లోకి వచ్చింది. ట్రంప్‌కు సెనేటర్లు రాసిన లేఖతో ఇది బయటపడింది. ఈ టారిఫ్స్ వల్ల అమెరికా రైతులపై చాలా ప్రభావం పడుతుందంటూ వారు వాపోయారు. ప్రపంచంలో పప్పుధాన్యాల అతిపెద్ద వినియోగదారుగా భారత్(27%) ఉంది. అమెరికాపై కేంద్రం సైలెంట్‌గానే ప్రతీకారం తీర్చుకుందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

## సికింద్రాబాద్ అస్తిత్వం దెబ్బతీయొద్దు

### మేం అధికారంలోకి వస్తే సికింద్రాబాద్ జిల్లా
### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, మహా :** సికింద్రాబాద్ అస్తిత్వాన్ని దెబ్బ తీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, తాము అధికారంలోకి వస్తే సికింద్రాబాద్ ను జిల్లా చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. శనివారం తలసాని శ్రీనివాస్ యాదవ్ నేతృత్వంలో సికింద్రాబాద్ బచావో యాత్ర జరగాల్సి ఉంది. అయితే అర్ధరాత్రి ర్యాలీకి అనుమతి లేదని పోలీసులు సమాచారం అందించారు. అయినప్పటికీ బీఆర్ఎస్ శ్రేణులు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకునే ప్రయత్నాలు చేయగా.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తెలంగాణ భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చివేశారు. తెలంగాణ తల్లిని రూపుమాపి.. కాంగ్రెస్ తల్లిని ప్రతిష్టించారు. కాకతీయ కళాతోరణం తీసివేస్తున్నారు. అపసవ్య దిశలో పాలన సాగుతోంది. సికింద్రాబాద్, హైదరాబాద్ మధ్య విడదీయలేని బంధం ఉంది. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని దెబ్బ తీయాలనుకోవడం మంచిది కాదు. వైఎస్ఆర్ ఆనాడు ఎంసీహెచ్‌ను విస్తరించినా.. హైదరాబాద్ అస్థిత్వాన్ని ముట్టుకోలేదు. బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ అస్థిత్వాన్ని దెబ్బతీసేవిధంగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. 2016లో జిల్లాలు ఏర్పాటు అయ్యి పాలన సెట్ అవుతున్న సందర్భంలో జిల్లాలను తొలగించాలని అనుకోవడం తుగ్లక్ చర్యే. తుగ్లక్ సర్కార్‌కు ప్రజాక్షేత్రంలోనే బుద్ధి చెబుతాం. సికింద్రాబాద్ ప్రజల మనోభావాల్ని బీఆర్ఎస్ గౌరవిస్తుంది. మేం అధికారంలోకి వచ్చాక జిల్లాగా ఏర్పాటు చేస్తాం అని కేటీఆర్ అన్నారు.

## మునిసిపల్ ఎన్నికల్లో మూడు అంశాలే ప్రధాన ఎజండాగా వెళ్తాం

### కాంగ్రెస్, మజ్లిస్, బీఆర్ఎస్ కుట్రలను చిత్తు చేస్తాం..
### కేంద్ర మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, మహా :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, మజ్లిస్, బీఆర్ఎస్ కుట్రలను చిత్తు చేసి అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. సికింద్రాబాద్‌లోని క్లాసిక్ గార్డెన్‌లో జరిగిన 'బీజేపీ మున్సిపల్ ఎన్నికల విజయ సంకల్ప సమ్మేళనం'లో మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఒక్క ఛాన్స్ ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తమకు అవకాశం ఇస్తే మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామన్నారు. రాష్ట్రంలో అత్యధిక కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు గెలిపిస్తే కేంద్రం నుండి అధిక నిధులు తేస్తామన్నారు. అవసరమైతే సీఎస్సార్ నిధులు తెచ్చి బీజేపీ పాలిత మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో మున్సిపాలిటీలకు ఖర్చు చేసిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి, ప్రజా సమస్యలు, హిందుత్వం ఈ మూడు అంశాలే ప్రధాన ఎజండాగా మునిసిపల్ ఎన్నికల్లో బీజేపీ వెళ్తుందన్నారు. ఇక నుండి పోలింగ్ జరిగే వరకు ఒక్కో ఇంటికి 6 సార్లు వెళ్లాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. వార్డుల వారీగా సమస్యలున్న చోటకే వెళ్లి భరోసా ఇవ్వాలని సూచించారు.

**కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలతో మజ్లిస్ దోస్తీ**

బీఆర్ఎస్ కు ఓటేస్తే గెలిచిన వాళ్లంతా మళ్లీ కాంగ్రెస్ గూటికే వెళతారని కరీంనగర్, నిజామాబాద్, బైంసా, నిర్మల్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలతో మజ్లిస్ దోస్తీ కట్టిందన్నారు. బీజేపీ గెలిచే చోట ఓట్లను తారుమారు చేసి మజ్లిస్‌కు అధిక సీట్లు వచ్చేలా డీలిమిటేషన్ పేరుతో కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ డబ్బులను నమ్ముకుని గెలవాలనుకుంటుంటే బీజేపీ ప్రజలను నమ్ముకుని ఎన్నికల్లోకి వెళుతోందన్నారు.

**ముక్కలు కానున్న బీఆర్ఎస్ : రాంచందర్ రావు**

మున్సిపల్ ఎన్నికలకు బీజేపీ పూర్తిగా సిద్ధంగా ఉందని బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు చూపిన కృషిని ఆయన అభినందించారు. దాదాపు ఐదు వేల సర్పంచ్ స్థానాల్లో పోటీ చేశామని, గతంతో పోలిస్తే బీజేపీ గెలుపు సంఖ్య పెరిగిందని చెప్పారు. ఇది గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ బలపడుతోందనేందుకు స్పష్టమైన నిదర్శనమన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని... ఆ పార్టీ ముక్కలవడం ఖాయమని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై విమర్శలు గుప్పిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల రాజకీయాలకు పరిమితమైందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతోందని, అయినా కాంగ్రెస్ కేంద్ర పథకాలపై తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. మాట్లాడితే ఢిల్లీ వెళ్తున్న సీఎం రాష్ట్రానికి ఏం సాధించారన్నది ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని రాంచందర్ రావు పిలుపునిచ్చారు.

## తెలంగాణలో భారీగా ఐపీఎస్‌లు బదిలీ

(మొదటిపేజీ తరువాయి)

లాజిస్టిక్స్ ఐజిగా గజారావు భూపాల్, ఇంటెలిజెన్స్ డిఐజిగా ఆర్.భాస్కరన్, ఫ్యూచర్ సిటీ అడిషనల్ సీపీగా చందన దీప్తి, సైబరాబాద్ డిసిపిగా టి.అన్నపూర్ణ, ట్రాఫిక్ 3 డిసిపిగా రాహుల్ హెగ్డే బదిలీ అయ్యారు. అలాగే సీఐడి ఎస్పీగా ఆర్.వెంకటేశ్వర్లు, హైదరాబాద్ క్రైమ్ డీసీపీగా ఎస్.చైతన్యకుమార్, ట్రాఫిక్ 1 డీసీపీగా అవినాష్ కుమార్, ట్రాఫిక్ 2 డీసీపీగా కాజల్, సైబరాబాద్ కమిషనరేట్ డీసీపీగా శేషాద్రిని రెడ్డి, మల్కాజ్‌గిరి కమిషనరేట్ డీసీపీగా రాహుల్ రెడ్డి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ డీసీపీగా శివం ఉపాధ్యాయ, మల్కాజ్‌గిరి ట్రాఫిక్ 2 డీసీపీగా వి.శ్రీనివాసులు బదిలీ అయ్యారు.

**ఆసిఫాబాద్ కలెక్టర్ గా హరిత**

తెలంగాణ ప్రభుత్వం పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. కొమురంభీం ఆసిఫాబాద్ కలెక్టర్‌గా కే.హరిత, ఫిషరీస్ డైరెక్టర్‌గా కే.నిఖిల, విద్యాశాఖ స్పెషల్ సెక్రటరీగా వెంకటేశ్, యాదాద్రి ఆలయ ఈవోగా భవానీ శంకర్‌లకు బాధ్యతలు అప్పగించారు

## సంగారెడ్డి ప్రజలపై అలిగిన జగ్గారెడ్డి

- పోటీ చేయను..ప్రచారం చేయనని శపథం
- తన భార్య పోటీ చేసినా ప్రచారం చేయనని ప్రతిజ్ఞ
- రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కోసం ప్రచారం చేస్తానని ప్రకటన



**సంగారెడ్డి, మహా :** సంగారెడ్డి రాజకీయాల్లో సీనియర్ నేత, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చేసిన తాజా వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఎత్తుపల్లాలను చూసిన ఆయన, ఇప్పుడు తన సొంత నియోజకవర్గ ప్రజలపైనే అలిగారు. తన ఓటమికి స్థానిక మేధావులే కారణమని, గత ఎన్నికల్లో తన కోసం సాక్షాత్తు రాహుల్ గాంధీ వచ్చి ప్రచారం చేసినా తనను ఓడించడాన్ని ఆయన జీర్ణించుకోలేకపోతున్నారు. రాహుల్ గాంధీని పిలిచి తాను అవమానించానేమో అనే బాధలో ఉన్న జగ్గారెడ్డి, ఇక జీవితంలో సంగారెడ్డి నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయనని సంచలన ప్రకటన చేశారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజం, కానీ ఓటమికి ప్రజలను లేదా మేధావులను బాధ్యులను చేస్తూ నియోజకవర్గానికి దూరం కావడం అనేది ఒక విచిత్రమైన పరిస్థితి. ఎన్నికల్లో తన భార్య నిర్మల పోటీ చేసినా, తాను మాత్రం ప్రచారంలో పాల్గొననని ఆయన ఖరాకండిగా చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడైనా కాంగ్రెస్ తరపున తిరుగుతాను కానీ, సంగారెడ్డి గడ్డపై కాలు మోపి ఓట్లు అడగనని ఆయన చేస్తున్న వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి. తనను మూడుసార్లు గెలిపించిన ప్రజల పట్ల ఇలాంటి నిర్ణయం తీసుకోవడం రాజకీయంగా ఎంతవరకు సమంజసం అనే ప్రశ్నలు ఆయన అనుచరుల నుంచి వస్తున్నాయి. జగ్గారెడ్డి లాంటి మాస్ లీడర్ ఒక నియోజకవర్గంపై ఇలా అలిగి కూర్చోవడం వల్ల నష్టం ఆయన వ్యక్తిగత ఇమేజ్ కు నష్టం కలిగే అవకాశం ఎక్కువగా ఉంది. గతంలో కూడా అనేకసార్లు వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచిన ఆయన, ఇప్పుడు సెంటిమెంట్ రాజకీయాలను నమ్ముకుంటున్నట్లు కనిపిస్తోంది. అయితే, ప్రజలపై కోపం పెంచుకుని రాజకీయాల నుండి తప్పుకోవడం లేదా ప్రచారానికి దూరంగా ఉండటం వల్ల పార్టీకి కూడా ఇబ్బందులు తప్పవు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చెప్పినా తన నిర్ణయం మార్చుకోనని చెప్పడం ద్వారా ఆయన తన పట్టుదలను చాటుకుంటున్నారు. ప్రజలే తీర్పు ఇచ్చే ప్రజాస్వామ్యంలో, వారిపైనే అలిగి రాజకీయాలు చేయడం అనేది ముందుకెళ్లే నాయకుడి లక్షణం కాదన్న సెటైర్లు వినిపిస్తున్నాయి. తనను ఆదరించిన నియోజకవర్గానికి దూరమవ్వడం వల్ల తన ఉనికిని తానే ప్రమాదంలో పడేసుకుంటున్నారా అనే అనుమానం కలుగుతోంది. జగ్గారెడ్డి ఈ పదేళ్ల విరామ ప్రకటనను పునరాలోచించుకుంటారా లేక తన భార్యను గెలిపించుకోవడానికైనా మళ్ళీ జనంలోకి వస్తారా అనేది వేచి చూడాలి.

## అన్ని మునిసిపాలిటీలలో పోటీ

- ఆశావహులు దరఖాస్తు చేసుకోవాలని ఆహ్వానం
- ఎంఐఎం నేత అసదుద్దీన్

**హైదరాబాద్, మహా :** మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో ఏఐఎంఐఎం సంచలన విజయాలను నమోదు చేసుకుంది. ఔరంగాబాద్, ముంబై, నాగ్‌పూర్ వంటి నగరాల్లో తన ఉనికిని చాటింది. మొత్తంగా 125 మంది ఎంఐఎం కార్పొరేటర్లుగా గెలిచారు. అయితే, ఈ విజయంపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ హర్షం వ్యక్తం చేశారు. తమ పార్టీ అభ్యర్థుల్ని గెలిపించినందుకు మహారాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీలు ఆత్మపరిశీలిన చేసుకోవాలని ప్రతిపక్షాలకు ఓవైసీ హితవు పలికారు. శనివారం దారుస్సలాంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఎంఐఎం పార్టీ సిద్ధమవుతోందని, ఆసక్తి ఉన్న అభ్యర్థుల పేర్లను పార్టీ ఇప్పటికే కోరిందని అన్నారు. "ఇప్పుడు మమ్మల్ని (బీజేపీకి బీ టీమ్) అని దూషించే పార్టీలు తమ గురించి ఆలోచించుకోవాలి. విజయానికి చాలా కారణాలు ఉంటాయి. ఓటమికి ఇలాంటివి ఉండవు. మేమెందుకు గెలిచాం, వారు ఎందుకు ఓడిపోయారు వారే చెప్పాలి" అని ఓవైసీ అన్నారు. ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రేల కలయిక గురించి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ.. ఫలితాలు అందరి ముందే ఉన్నాయని, ఏక్‌నాథ్ షిండే ఇల్లు ఉన్న ప్రాంతంలో ఉద్ధవ్ పార్టీ అభ్యర్థి గెలిచారని అన్నారు. తమ పార్టీ గెలిచిందనే ఆనందంలో ఉన్నానని, ఇతరుల గురించి తనకు తెలియదని ఆయన అన్నారు. పార్టీ గుర్తుపై గెలిచిన అభ్యర్థులు పార్టీతోనే ఉంటారని ఓవైసీ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

## పాలమూరును అభివృద్ధి చెందిన జిల్లాగా తీర్చిదిద్దుతా...

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాను సందర్శించేలా అభివృద్ధి చేయాలన్నది తన కల అని చెప్పారు. త్వరలోనే నా కలను నెరవేర్చుకుంటా అని అన్నారు. 'ప్రజాపాలన - ప్రగతి బాట' కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలో వెయ్యి కోట్ల రూపాయలకు పైగా పలు అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఒకప్పుడు రాష్ట్ర పర్యటనకు వచ్చిన వారు గ్రాంట్ల కోసం పాలమూరులోని పేదరికాన్ని చూపించిన సందర్భాలు అత్యంత బాధాకరమని, పదేండ్లు పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల సమస్యలను పరిష్కరించి ముందుకు సాగుతున్నామని అన్నారు. "పాలమూరు అభివృద్ధి కోసం అందరం కలిసిమెలిసి పనిచేద్దాం. పాలమూరును అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. సంక్రాంతి పండుగ సందర్భంగా పాలమూరులో వెలుగులు నింపాలని, దేశానికి పేరు తేవాలని ఆకాంక్షిస్తూ ట్రిపుల్ ఐటీతో పాటు వందలాది కోట్ల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించాం. పాలమూరు జిల్లా వెనుకబాటుకు ప్రధాన కారణాలు సాగునీటి సౌకర్యాలు కల్పించకపోవడం, విద్యాకాశాలు లేకపోవడమే. చదువులకు అవసరమైన నిధులు అందించే బాధ్యత తనదే. ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు రావాలంటే కేంద్రంలో ప్రధానమంత్రిని కలవాల్సిందే. గ్రామంలో అభివృద్ధి జరగాలంటే సర్పంచులు ఎంత కీలకమో, దేశంలో అభివృద్ధి జరగాలంటే ప్రధానమంత్రి అంతే కీలకం. అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడబోం. తెలంగాణకు ఐఐఎం సాధించుకుని దాన్ని మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేయాలని కోరుతున్నారని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి జిల్లాలోనే స్థాపించుకుందాం.

**ముందుగా ఆ సమస్యలను పరిష్కరిస్తాం**

విద్య, నీటిపారుదల రంగాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. పాలమూరు రంగారెడ్డి, ఎస్సెల్బీసీ, జూరాల ప్రాజెక్టులలో పెండింగ్ పనులు, ఆర్డీఎస్ పనులను పూర్తి చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. ప్రాజెక్టులకు సంబంధించి ఎక్కడెక్కడ ఆర్ అండ్ ఆర్ పెండింగ్‌లో ఉందో అక్కడ ముందుగా సమస్యలను పరిష్కరిస్తాం. నిరక్షరాస్యత, పేదరికం తనకు శత్రువులు. మహిళలకు అన్యాయం చేసే వారు, విద్యార్థులకు నష్టం కలిగించే వారు తన శత్రువులు. చదువుకు అడ్డు తగిలే వారిని సహించబోం. పేదరిక నిర్మూలన తన ప్రధాన బాధ్యత. పేదరికాన్ని తెలంగాణ సరిహద్దుల వరకూ తరిమివేయడమే తన లక్ష్యం. అందుకు అందరం కలిసికట్టుగా పనిచేయాలి. రాజకీయాలకు అతీతంగా పాలమూరును అభివృద్ధి చేసుకుందాం. ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన ప్రాజెక్టులు తప్ప గత పదేండ్లలో ఒక్క కొత్త ప్రాజెక్టు కూడా మంజూరు కాలేదు. బీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, జూరాల, పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి వంటి ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్ధండాపూర్ భూసేకరణకు నిధులు ఇచ్చాం. సంగంబండ కోసం 10 కోట్ల రూపాయలు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం భూసేకరణ కోసం 75 కోట్ల రూపాయలు విడుదల చేశాం. మక్తల్ -నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకానికి 1500 కోట్ల రూపాయల మంజూరు చేశాం. ఈ ప్రాజెక్టు కింద 96 శాతం భూమి కోల్పోయే రైతులను ఒప్పించి, మెప్పించి, నష్టపరిహారం నూటికి నూరు శాతం చెల్లించి ప్రజల ఆమోదం తీసుకున్నాం.." అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, మహమ్మద్ అజారుద్దీన్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎంపీలు మల్లు రవి, డీకే అరుణ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## అడవిలో రాష్ట్ర కేబినెట్

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటైంది. ఇప్పటివరకు రాష్ట్ర క్యాబినెట్ సమావేశాలు అంటే హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌కే పరిమితమయ్యేవి. కానీ ఆ సంప్రదాయాన్ని బద్దలు కొడుతూ, ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఆదివారం ములుగు జిల్లా సమ్మక్క-సారలమ్మ దేవాలయం పరిసరాల్లోని హరిత హోటల్‌లో రాష్ట్ర క్యాబినెట్ సమావేశం నిర్వహించడం ద్వారా, గిరిజన ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ అజెండాలో ఎంత ముఖ్యమో మరోసారి స్పష్టం చేస్తున్నారు. సమ్మక్క-సారలమ్మ దేవాలయం అనేది కేవలం భక్తులు ఆరాధించే దైవక్షేత్రమే కాదు... అది గిరిజనుల ఆత్మగౌరవానికి, వారి చరిత్రకు, పోరాటాలకు ప్రతీక. అటువంటి పవిత్రమైన ప్రాంతాన్ని క్యాబినెట్ వేదికగా ఎంచుకోవడం ద్వారా, దశాబ్దాలుగా పాలనకు దూరంగా ఉన్న ఆదివాసీ ప్రాంతాలకు ప్రభుత్వం ఇచ్చిన గౌరవంగా కనబడుతోంది. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమం, అటవీ హక్కులు, సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యం, ఉపాధి కల్పన, మౌలిక వసతుల విస్తరణ వంటి కీలక అంశాలపై చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకునే అవకాశముందని అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అడుగు 'ప్రభుత్వం ప్రజలకు దూరంగా కాదు - ప్రజల మధ్యే ఉంటుంది అనే కొత్త రాజకీయ సంస్కృతికి నాంది పలికిందని అధికారవర్గాలు విశ్లేషిస్తున్నాయి. ముఖ్యంగా దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ఏజెన్సీ ప్రాంతాలకు ఇది ఒక మలుపుగా మారనుందని పేర్కొంటున్నారు. సాధారణంగా అధికార గదుల్లోనే పాలన సాగుతుందనే భావనకు పూర్తి విరుద్ధంగా, అడవుల ఒడిలో, గిరిజన దేవతల సాక్షిగా జరుగుతున్న ఈ క్యాబినెట్ సమావేశం రాష్ట్ర ప్రభుత్వ పాలనా ధృక్పథాన్ని స్పష్టంగా చాటుతోంది. ఇది కేవలం ఒక రోజు సమావేశం కాదు.. ఇది గిరిజన ప్రాంతంపై ముఖ్యమంత్రి నిబద్ధత అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ చారిత్రాత్మక నిర్ణయంపై గిరిజన సంఘాలు, ప్రజాసంఘాలు హర్షం వ్యక్తం చేస్తూ ఇది నిజమైన ప్రజాస్వామ్యానికి నాంది పలికిన చర్యగా అభివర్ణిస్తున్నాయి.

**చర్చకు 15 అంశాలు**

కాగా దాదాపు 15 అంశాలు చర్చకు రానున్నట్లు సచివాలయ వర్గాల సమాచారం. ఇందులో రెవెన్యూ శాఖకు చెందినవి 5, మునిసిపల్ శాఖ తరపున 2, ఆర్థికశాఖ నుంచి 3, ఇరిగేషన్ శాఖ నుంచి మరి కొన్ని అంశాలు ఎజెండాలో ఉన్నట్లు తెలిసింది. ఈ అంశాలకు బ్యాక్‌గ్రౌండ్‌గా ఉండే సమాచారాన్ని అధికారులు వారి వెంట తీసుకెళ్తున్నారు. క్యాబినెట్ భేటీ కోసం వివిధ స్థాయిల్లోని సుమారు 300 మంది అధికారులు మేడారం వెళ్తున్నారు.

# వార్తల సేకరణలో మహా పత్రిక భేష్

**ఆలయ అధ్యక్షులు తోట సంధ్య బాబన్న .. 2026 మహా పత్రిక క్యాలండర్ ఆవిష్కరణ**



**వరంగల్ మహా;** అనతి కాలంలోనే ప్రజల మన్నలను పొంది నిష్పక్షపాతంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతూ వార్తల సేకరణలో మహా పత్రిక ప్రపంచంతో పోటీపడుతూ పత్రికా రంగంలో ఓ కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిన పత్రిక మహా తెలుగు దిన పత్రిక అని మెట్ల బావి శ్రీ ధన మైసమ్మ ఆలయ అధ్యక్షులు తోట సంధ్య బాబన్న అన్నారు. ఈ సందర్భంగా మహా తెలుగు దినపత్రిక 2026 ఆంగ్ల నూతన సంవత్సర క్యాలండర్ ను వారు అమ్మవారి సన్నిధిలో ఆవిష్కరించి మహా పత్రిక యజమాన్యానికి, ప్రతినిధులకు, సిబ్బందికి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వెంకన్న, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో

# క్రీడా దినోత్సవం

**జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన బల్దియా కమిషనర్**






**వరంగల్ మహా;** ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో 7వ వార్షిక క్రీడా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ముందుగా విద్యార్థుల చేత వివిధ రకాల క్రీడా విన్యాసాలతో పాటు క్రీడా జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా స్కూల్లో క్రీడా పోటీలను నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ తల్లిదండ్రులందరూ విద్యా విషయాలకే కాకుండా క్రీడలను కూడా అంతే స్థాయిలో ప్రోత్సహించాలన్నారు. చదువు, కెరీర్‌తో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలనీ అదే విధంగా ఇటీవల భారత మహిళా క్రికెట్ జట్టు వరల్డ్ కప్ గెలుపొందిన మ్యాచ్‌ను చూస్తున్నపుడు నేను గమనించిన విషయం ఏమనగా మన దేశ చరిత్రలో ఇంతవరకు మహిళల క్రికెట్‌కు ఇంతటి స్పందన రావడం ఎప్పుడూ చూడలేదు ఆ రోజు నిజంగా గర్వించదగ్గ రోజు అని పురుషుల ఆధిపత్యంగా భావించే క్రీడలో మహిళలు ముందుకు వచ్చి తమ సత్తాను చాటుకుని, దేశానికి గర్వకారణంగా నిలిచారనీ కొనియాడారు. మానసిక ఆరోగ్యానికి ఆటలు ఎంతో దోహదము చేస్తాయని, విద్యార్థి దశ నుండి విద్యతో పాటు క్రీడలలో కూడా పాల్గొని అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ ఎల్.సరిత రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో చేపట్టిన ప్రణాళికలు, వాటి ప్రగతి, అమలు చేస్తున్న విధానాలు రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. అలాగే హెచ్.పి. ఎస్. సొసైటీ కి చెందిన కార్య వర్గ సభ్యులు అపనేందర్ బాబు , హేమంత్ జలాన్, రామంతాపూర్ ప్రిన్సిపాల్ నరసింహ రెడ్డి క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు.ఈ విద్యా సంవత్సరమునకు (202526 ) క్రీడలలో రాణించిన నాగార్జున బృందము వారికి ఓవరాల్ ఛాంపియన్ షిప్ అవార్డును గెలుచుకున్నారు. రెండవ స్థానం నలంద హౌస్ నిలించింది. ఈ కార్యక్రమంలో నాగార్జున హౌస్ మాస్టర్ చంద్రమౌళి, తక్షశిల హౌస్ మాస్టర్ రాజ్ కుమార్, నలంద హౌస్ మాస్టర్ సంతోష్, విజయనగర హౌస్ మాస్టర్ శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు మహ్మద్ ఆసిఫ్ ఇక్బాల్, రీయాజ్, విద్యార్థి నాయకులు వివేక్, వర్షిత, నిహారిక, శ్రేష్ఠ, హాన్స్ రాజ్, హర్ష గీతిక, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## పరకాల మున్సిపల్ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

**రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ల డ్రా తీసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**




**హన్మకొండ మహా;** పరకాల మున్సిపల్ కు సంబంధించిన 22 వార్డు స్థానాలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు లో పరకాల మున్సిపల్ పరిధిలోని 22 వార్డు స్థానాలకు అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ పద్ధతిన రిజర్వేషన్లకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ డ్రా తీశారు. డ్రా తీసిన వార్డుల రిజర్వేషన్ల జాబితాను కలెక్టర్ ప్రకటించారు. 1వ వార్డు అన్ రిజర్వ్డ్, 2వ వార్డు జనరల్ మహిళ, 3వ వార్డు బీసీ మహిళ, 4వ వార్డు ఎస్సీ మహిళ, 5వ వార్డు బీసీ మహిళ, 6వ వార్డు జనరల్ మహిళ, 7వ వార్డు అన్ రిజర్వ్డ్, వార్డు అన్ రిజర్వ్డ్, 9వ వార్డు అన్ రిజర్వ్డ్, 10వ వార్డు జనరల్ మహిళ, 11 వ వార్డు ఎస్సీ జనరల్, 12వ వార్డు జనరల్ మహిళ, 13వ వార్డు జనరల్ మహిళ, 14వ జనరల్ మహిళ, 15వ వార్డు బీసీ జనరల్, 16వ వార్డు బీసీ జనరల్, 17వ వార్డు ఎస్సీ మహిళా, 18వ వార్డు జనరల్ మహిళ, 19వ వార్డు ఎస్సీ జనరల్, 20వ వార్డు ఎస్టీ జనరల్, 21వ వార్డు ఎస్సీ జనరల్, 22వ వార్డు బీసీ మహిళ కు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఈ సందర్భంగా పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్య గత రిజర్వేషన్లు, ప్రస్తుత రిజర్వేషన్ల కేటాయింపు గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నెమురుగొమ్ముల రవి, పరకాల ఆర్డీఓ డాక్టర్ కన్నం నారాయణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ.వి. శ్రీనివాసరావు, ఆర్పి జయంత్ లాల్, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, రజనీకాంత్, ప్రవీణ్ కుమార్, సయ్యద్ ఫైజుల్లా, రాజు, వెంకట్, నేహాల్, శ్రీనివాస్, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

# 25 ఏళ్లుగా అడవే ప్రపంచం

**అడవే ఆ కుటుంబానికి ఆత్మబంధువు.. తెలుగురాష్ట్రాల సరిహద్దు అడవిలో మానవీయ గాథ**



**మహా , భద్రాచలం:** పాతికేళ్ళుగా ఆ కుటుంబం అడవిలోనే ఉంది. జంతువులూ, పాములు వారిని ఏం చేయవు.. అవీ ఉంటాయి, మేమూ ఉంటాం అంతే అంటారు.. కొత్తకన్నాయిగూడెం, కావడిగుండ్ల పంచాయతీ, ఆదివాసీ కుటుంబాలు, గిరిజనుల దీన గాథ ఇది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలో ఎత్తైన కొండ పైనున్న దట్టమైన అటవీ ప్రాంతంలో ఒకే ఒక్క ఆదివాసీ కుటుంబం పాతికేళ్లుగా నివసిస్తోంది. ఈ కుటుంబ సభ్యుల సంఖ్య కేవలం మూడు.భార్య, భర్త, కుమారుడు అంతే.. కొండపైనున్న అడవి నుంచి మూడు కిలోమీటర్లు కిందకు నడిచివస్తే కానీ మనిషి జాడ కనిపించదు. నేటి జీవితంలో అంతర్భాగంగా మారిపోయిన ఫోను, కరెంటు సౌకర్యాలు అక్కడ కనిపించవు. అయినా వారు అలాగే జీవిస్తున్నారు. అసలు ఆ ముగ్గురు అక్కడే ఎందుకు ఉంటున్నారు. వారి రోజువారీ జీవితం ఎలా ఉంటుంది? పాతికేళ్లుగా అడవిని వీడని వీరి గురించి అధికారులు ఏం చెబుతున్నారు? గుబ్బలమంగమ్మ గుడి నుంచి ఇంకాపైకి వెళ్తే... ఇటు తెలంగాణ అశ్వరావుపేట మండలం.. అటు ఆంధ్రప్రదేశ్ బుట్టాయగూడెం మండలం సరిహద్దులో ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల ఆరాధ్యదేవత గుబ్బల మంగమ్మ గుడి ఉంటుంది. ఆ గుడి ఆవల కొండలు, దట్టమైన అటవీ ప్రాంతమంతా తెలంగాణ పరిధి కంఠలం అటవీ పరిధిలోకి వస్తుంది. గుబ్బల మంగమ్మ గుడి వద్ద సాయంత్రం ఆరు తర్వాత జన సంచారమే కనిపించదు. గుడి పక్క నుంచి... దాదాపు మూడు కిలోమీటర్లు పైకి వెళ్తే.., కొండపై దట్టమైన అడవిలో 40 ఆదివాసీ కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా నివసిస్తుండేవి. ఈ గూడేన్ని గోగులపూడి అనేవారు. ఇక్కడ కనీస సౌకర్యాలు కూడా కల్పించలేని పరిస్థితిలో ఆ కుటుంబాలను కిందకి దించేందుకు అధికారులు 1990నుంచి ప్రయత్నాలు మొదలుపెట్టారు. మొదట్లో కొండ దిగేందుకు, అడవి నుంచి బయటకు వచ్చేందుకు వాళ్లు నిరాకరించినా.. అడవిలో విద్యుత్, మంచినీరు, పిల్లలకు విద్య వంటి ప్రాథమిక వసతులు కల్పించలేమని, పిల్లల కోసమైనా కిందకు దిగాలని ఐటీడీఏ అధికారులు పదే పదే చేసిన యత్నాలు దాదాపు పదేళ్లకి ఫలించాయి. ఆయా కుటుంబాలు 2000 సంవత్సరంలో ఆ కొండ దిగువన కొత్తకన్నాయి గూడెం ప్రాంతంలో కావడిగుండ్ల పంచాయతీ పరిధిలో నిర్మించిన పునరావాస కాలనీకి వచ్చాయి. కొండపైన అడవిలో వారు ఉన్న ప్రాంతం గోగులపూడి పేరునే కొండ దిగువన నిర్మించిన కాలనీకి పెట్టారు. అయితే ఆ 40కుటుంబాల్లో 39 కుటుంబాలు వచ్చాయి కానీ.. గురుగుంట్ల రెడ్డయ్య మాత్రం కిందకి రావడానికి నిరాకరించారు. అడవి నుంచి దిగేందుకు ససేమిరా అన్నారు. ఆయనతోపాటు భార్య లక్ష్మీ ,కుమారుడు గంగిరెడ్డి అక్కడే ఉండిపోయారు.

**పాతికేళ్లుగా ఒంటరిగానే..**

కాలం గడిస్తే రెడ్డయ్య మనసు మారుతుందని అధికారులు భావించారు. కిందకు దిగిన తమ బంధువులు, ఇరుగుపొరుగు వారు పొందుతున్న సౌకర్యాలు, అభివృద్ధి చూసి, లేదా తెలుసుకుని రెడ్డయ్య మారతారని అనుకున్నారు. కానీ ఏళ్లు గడుస్తున్నా.. రెడ్డయ్యలో మార్పు రాలేదు. అడవి నుంచి కిందకు దిగేది లేదంటూ పాతికేళ్లుగా ఆ కుటుంబం అడవిలోనే ఉంటోంది. తన భర్త ఎక్కడుంటే తానూ అక్కడేనంటూ భార్య లక్ష్మి, అమ్మానాన్నలతోనే తానూ.. అని కుమారుడు గంగిరెడ్డి.. ముగ్గురూ.. అడవిలోనే ఉంటున్నారు. ఈ కుటుంబంతో మాట్లాడేందుకు ఓ మీడియా కొండపైకి నడుచుకుంటూ వెళ్లింది. ఆ కుటుంబంలోని రెడ్డయ్య భార్య లక్ష్మీ కుమారుడు గంగిరెడ్డితో మాట్లాడింది. ''కనీసం కరెంటు కూడా లేకుండా ఎలా ఉండగలుగుతున్నారు?'' అని లక్ష్మిని అడిగితే "పగలు సూరీడు ఉంటాడు.. రాత్రిళ్లు చంద్రుడు, నక్షత్రాల వెలుగు వస్తుంది. చలికాలంలో, ఎప్పుడైనా చిక్కటి చీకటి ఉంటే చలిమంట వేస్తాం.ఇక్కడ ఎండు పుల్లలు ఎన్ని కావాలంటే అన్ని ఉంటాయి" అని వివరించారు...ఏ పొద్దో తెలుసు కానీ.. పగలు, రాత్రి ఈ పొద్దులు తెలుసు కానీ.. ఏ రోజంటే ఏమో తెలియదు. ఎంత సమయమైంది. అంటే కూడా చెప్పలేమని లక్ష్మి అన్నారు. ''టైం తెలుస్తుందా'' అంటే.. "టైం తెలియదు. ఏం తెలియదు. అలా నచ్చినట్టుండమే'' అని ఆమె చెప్పారు. ''రాత్రిళ్లు భయం వేయదా''.. అని అడిగితే.. "భయం లేదు.. గియం లేదు.. మంట వేసుకుంటాం కదా.. తెల్లారిందాకా మంట ఉంటుంది.. ఏ జంతువులూ ఏమీ చేయవు.. అవి ఉంటాయి.. మేమూ ఉంటాం అంతే. పాములు ఏం చేయవు.. అవన్నీ మాకు అలవాటే" అని లక్ష్మి, గంగిరెడ్డి చెప్పారు.''మేం తినేందుకే తిండిగింజలు పండించుకుంటాం.. మాకు సరిపోయేంతనే పండిస్తాం.. దగ్గరలోని ఏటి నీరే తెచ్చుకుంటాం.. అవి బాగుంటాయి.. ఎండాకాలం కూడా నీళ్లొస్తాయి.. వానాకాలమైతే పొంగుతాయి'' అని లక్ష్మి తెలిపారు.. జొరం,జబ్బు ఏమీ తెలియవు" మొత్తం తమకు తొమ్మిది మంది పిల్లలు పుట్టగా, ఏడుగురు చిన్నపిల్లలప్పుడే చనిపోయారని ఇద్దరు మాత్రమే ఉన్నారని లక్ష్మి తెలిపారు. మిగిలిన ఇద్దరిలో ఒకరు అబ్బాయి, మరొకరు అమ్మాయి అని తెలిపారు. అమ్మాయికి పెళ్లి చేసి కొండ కిందకు పంపేశామని అబ్బాయి గంగిరెడ్డి మాత్రం తమతోనే ఉన్నాడని చెప్పారు. వీరి కథనం మీడియాలో రాగా..రెండు తెలుగురాష్ట్రాల్లో వీరి జీవనశైలి ఆశ్చర్యపరుస్తోంది.




## గణతంత్ర దినోత్సవం వేడుకలకు ఏర్పాట్లు

**అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**

**యాదాద్రి భువనగిరి, మహా:** గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ , రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రోజు తన ఛాంబర్ లో అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్ల పైవివిధ శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు. ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక, వి ఐపిలు, అధికారులకు, ఇతరులకు అనుకూలంగా సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో శోభారాణి,జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ ,భువనగిరి ఆర్డీఓ కృష్ణా రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామలింగం, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ అధికారి జగన్మోహన్ ప్రసాద్,వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**భువనగిరి, మహా:** చివరి దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం భువనగిరి మండలం హనుమపురం గ్రామంలో పూర్తి అయినా ఇందిరమ్మ ఇంటిని సందర్శించారు. గ్రామంలో జరుగుతున్నఇందిరమ్మ ఇళ్ల పనులను, అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ వివిధ దశలో పూర్తయిన వరకు డబ్బులు జమ అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. మిగిలి ఉన్న పనులు కూడా త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. లబ్ధిదారుల ఇంటిలోని స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 19 నుండి సర్పంచ్ లకు శిక్షణ తరగతులు

**యాదాద్రి భువనగిరి, మహా:** తెలంగాణ పంచాయతీ శాఖ ఆదేశానుసారంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో సర్పంచుల శిక్షణ తరగతులు ఏర్పాటు చేయనైనది. కావున సంబంధించిన సర్పంచులు నిర్మిత తేదీలలో ట్రైనింగ్ కు కచ్చితంగా హాజరు కావాలని ఇచ్చిన తరగతులలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ , జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి హనుమంతరావు తెలిపారు. ఈ కింద చూపిన విధంగా బ్యాచులుగా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే శిక్షణ తరగతులను జిల్లాలో స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్ (SRTRI) జలాల్పూర్ (గ్రా), భూదాన్ పోచంపల్లి (మం) యాదాద్రి భువనగిరి జిల్లా నందు హాజరు కావాల్సిందిగా కోరమైనది. ఈ నెల19 నుండి 23 వరకు బ్యాచ్ నెంబర్ 1 మరియు 2 వలిగొండ, భూదాన్ పోచంపల్లి తుర్కపల్లి .

**తేది:**03.02.2026 నుండి 07.02.2026 వరకు బ్యాచ్ 1 మరియు 2 బొమ్మలరామారం, అడ్డగూడూరు, ఆలేరు, రామన్నపేట.

**తేది:** 09.02.2026 నుండి 13.02.2026 వరకు బ్యాచ్ 1 మరియు 2 భువనగిరి, మోత్కూర్, రాజాపేట, యాదగిరిగుట్ట.

**తేది:**17.02.2026 నుండి 21.02.2026 వరకు బ్యాచ్ 1 మరియు 2 బీబీనగర్, చౌటుప్పల్, నారాయణపూర్.

**తేది:** 24.02.2026 నుండి 28.02.2026 వరకు బ్యాచ్ 1 గుండాల, మోటకొండూర్, ఆత్మకూరు.

ఈ విధంగా ట్రైనింగ్ లు ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

### పోస్ట్ ఆఫీస్ ఎత్తివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

**సంగిశెట్టి క్రిస్టఫర్, సామాజిక కార్యకర్త**

**వలిగొండ, మహా :** వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో ఉన్నటువంటి పోస్ట్ ఆఫీస్ ను ఎత్తివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సామాజిక కార్యకర్త సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దాదాపుగా 40 సంవత్సరాలు పైబడి ఉన్నటువంటి పోస్ట్ ఆఫీస్ ను ఎత్తు వేయాలనుకోవడం నిర్ణయం మంచిది కాదని గ్రామంలో అనేకమంది వృద్ధులు వికలాంగులు పెన్షన్ దారులు చాలామంది ఇబ్బందులు పడే అవకాశం ఉన్నందున వెంటనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టవలసి వస్తుందని ఆయన అన్నారు



## రాజేశ్వరికి అంతిమ వీడ్కోలు

**నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి**

**వలిగొండ, మహా:** వలిగొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు బల్గూరి నరేష్ రెడ్డి తల్లి బలుగూరి రాజేశ్వరి అనారోగ్యం వలన శుక్రవారం రాత్రి మృతి చెందడం జరిగింది రాజేశ్వరి భర్త దేవేందర్ రెడ్డి కన్నిటి పర్వతమయ్యారు శనివారం అంతిమయాత్రలో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి పాల్గొని పార్థివదేహంపై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ఆ కుటుంబాన్ని ఓదార్చారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ ఎలిమినేటి జంగారెడ్డి (ఏజేఆర్) పలుసం రమేష్ భీమార్జున్ రెడ్డి సురకంటి వెంకట్ రెడ్డి వల్ల కృష్ణ సంగిశెట్టి క్రిస్టఫర్ గరిసె రవి చెరుకు శివయ్య బత్తిని సత్యనారాయణ డబ్బా పాండు మారగోని శ్రీనివాస్ సాయిని యాదగిరి ఐటి పాముల సత్యనారాయణ కళ్లెం మారయ్య అప్రోచ్ తదితరులు పాల్గొన్నారు



## మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ ఖరారు

**యాదాద్రి భువనగిరి, మహా:** రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శనివారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హల్ లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోరిజర్వేషన్ ఖరారు ప్రక్రియని పారదర్శకం గా కలెక్టర్ నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా లోని భువనగిరి మున్సిపాలిటీలో 35 వార్డులు, ఆలేరు మున్సిపాలిటీలో 12 వార్డులు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో 12 వార్డులు, చౌటుప్పల్ మున్సిపాలిటీలో 20 వార్డులు, పోచంపల్లి మున్సిపాలిటీలో 13 వార్డులు, మోత్కూరు మున్సిపాలిటీలో 12 వార్డులకు రిజర్వేషన్ ఖరారు చేయడం జరిగింది. మున్సిపాలిటీ లకు సంబందించి వార్డుల నిబంధనల రిజర్వేషన్ ప్రక్రియ ప్రకారం, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ ద్వారా కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా రిజర్వేషన్ కేటాయింపులు చేశామని ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంత రావు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, ఆర్డివో లు, కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సోదా

**పరకాల మహా:** పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ పరకాల మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు లో కనుకుంట్ల రాజమౌళి ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఈరోజు కుటుంబ సభ్యులను పరామర్శించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ నల్లెల్ల అనిల్ కుమార్, పసుల రమేష్, బండి సదానందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్, నాయకులు రవి, రాజు, మంజుల, షాహినా బేగం తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధిలో రోల్ మోడల్ జగపతిరావు..

- కాంగ్రెస్ కు అధికారం ఇవ్వండి..
- కరీంనగర్ ను అత్యద్భుతంగా తీర్చిదిద్దుతాం..
- గత బిఆర్ఎస్ పాలకులు భ్రష్టు పట్టించారు..
- అవినీతిలో గిన్నిస్ బుక్ రికార్డు సృష్టించారు..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు..
- వందలాది మంది కాంగ్రెస్ లో చేరిక..



**కరీంనగర్ మహా :** కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలంతా పట్టం కట్టాలని తద్వారా కరీంనగర్ పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే అత్యద్భుతంగా తీర్చిదిద్దుతామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గా ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ పట్టణాన్ని గత బిఆర్ఎస్ పాలకులు భ్రష్టు పట్టించారని అవినీతిలో గిన్నిస్ బుక్ రికార్డు సృష్టించారని మండిపడ్డారు. కరీంనగర్ అభివృద్ధిలో మా తండ్రి జగపతిరావు రోల్ మోడల్ గా నిలిచారని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా కొత్త పెల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో శనివారం సాయంత్రం బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు వందలాదిమంది వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రేకుర్తికు చెందిన టిఆర్ఎస్ నాయకుడు అస్తపురం మారుతి ఆధ్వర్యంలో 200 మంది నాయకులు కార్యకర్త కార్యకర్తలు రాజేంద్ర రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. వారందరికీ రాజేందర్ రావు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. దీంతోపాటు 12వ డివిజన్ కు చెందిన తెల్ల రమేష్ ఆధ్వర్యంలో 50 మంది కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేంద్రరావు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలకుల వల్ల కరీంనగర్ అన్ని రంగాల్లో భ్రష్టు పట్టిందని అవినీతిలో కేరాఫ్ అడ్రస్ గా కరీంనగర్ ను నిలిపారని మండిపడ్డారు.

కాంగ్రెస్ పార్టీకి కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలంతా పట్టం కట్టాలని అభివృద్ధి అంటే ఎలా ఉండాలో చేసి చూపిస్తామని స్పష్టం చేశారు. మా తండ్రి మాజీ ఎమ్మెల్యే జగపతిరావు కరీంనగర్ అభివృద్ధి దిక్సూచి అని వాడవాడలో ఎక్కడికి వెళ్లినా జగపతిరావు చేసిన అభివృద్ధిని ప్రజలంతా గుర్తు చేస్తున్నారని తెలిపారు. కరీంనగర్ నియోజకవర్గంలో జగపతిరావు కృషివల్లే ప్రతి అభివృద్ధి పని జరిగిందని రాజేంద్రరావు పేర్కొన్నారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 294 ఎమ్మెల్యేల్లో ఏ ఎమ్మెల్యే మా తండ్రి జగపతిరావు వలె అభివృద్ధి చేయలేదని అందుకు తనయుడుగా తాను ఆనంద పడుతున్నానని పేర్కొన్నారు. కరీంనగర్ లో బిజెపి బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ కు పాల్పడుతున్నాయని ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో ఇరు పార్టీలు లోపాయికారిగా ఒప్పందం చేసుకున్నాయని మండిపడ్డారు. ప్రజలంతా బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు గట్టి బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని వార్డుల్లో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని రాజేందర్ రావ్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు. రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో రోజురోజుకు కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఊపందుకు ఉన్నాయి. దీంతో వెలిచాల ప్రజాభవన్ కళకళలాడుతోంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొంది.





ANN తెలుగు
మహా పత్రిక
ఆదివారం, హైదరాబాద్
18-01-2025



# మహా జాతరకు మేడారం సిద్ధం

## మూడు కోట్ల భక్తుల స్వాగతానికి సర్వం సిద్ధం

### రూ.300 కోట్లతో ఆలయ పునరుద్ధరణ

### జనవరి 19న సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభం

**మహా ప్రత్యేకం**

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు ములుగు జిల్లా మేడారం అరణ్య ప్రాంతం సర్వసన్నద్ధమైంది. ఈ నెల 28 నుంచి 31 వరకు జరిగే మహాజాతరకు సుమారు మూడు కోట్ల మంది భక్తులు తరలివస్తారని ప్రభుత్వం అంచనా వేస్తోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో భారీ స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేశాయి. జాతర ప్రాంగణం, గద్దెల ప్రాంతం, జంపన్నవాగు, రహదారులు, పార్కింగ్ స్థలాలు, వైద్య-రవాణా సౌకర్యాలు అన్నీ పూర్తయ్యాయి. అడవుల్లో జరిగే ఈ మహాజాతర నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం అపూర్వ ప్రణాళికతో ముందుకెళ్తోంది.

#### రూ.300 కోట్లతో మేడారం ఆలయ పునరుద్ధరణ

సమ్మక్క-సారలమ్మ జాతరను మరింత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలనే లక్ష్యంతో మేడారం ఆలయ పునరుద్ధరణ పనులకు రూ.300 కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనవరి 19న పునరుద్ధరించిన ఆలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ పునరుద్ధరణ పూర్తిగా ఆదివాసీ సంప్రదాయాలు, గిరిజన ఆచారాలు, అరణ్య స్వరూపాన్ని కాపాడే విధంగా చేపట్టారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. వేగంగా పరుగులు పెట్టించారు. సమ్మక్క-సారలమ్మ గద్దెల పునర్నిర్మాణం, విస్తరణ, భక్తుల దర్శనాలకు అనువైన క్యూలైన్లు, విశ్రాంతి ప్రదేశాలు, నీడ సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు సమగ్రంగా అభివృద్ధి చేశారు. అడవుల సహజత్వాన్ని దెబ్బ తీయకుండా, గిరిజన సంస్కృతికి ప్రతీకగా నిలిచేలా పనులు కొనసాగుతున్నాయి. ఈ పునరుద్ధరణతో మేడారం కేవలం జాతర రోజులకే కాకుండా, ఏడాది పొడవునా ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. సీఎం ఆలోచనలకు అనుగుణంగా ఆలయాన్ని అద్భుత శిల్పసంపదతో తీర్చిదిద్దారు.

#### అమ్మవార్ల రాక – మహాజాతర ఘట్టాలు

జాతరలో ప్రతి రోజు ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రాధాన్యతను సంతరించుకుంది. 27న మహబూబాబాద్ జిల్లా నుంచి పగిడిద్దరాజు, కన్నెపల్లి నుంచి జంపన్న మేడారానికి పయనమవుతారు 28న కన్నెపల్లి నుంచి సారలమ్మ, కొండాయి నుంచి గోవిందరాజులు, పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు వచ్చి గద్దెలపై కొలువుదీరుతారు 29న చిలుకలగుట్టపై కుంకుమ భరిణె రూపంలో ఉన్న సమ్మక్కను పూజారులు తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్ఠిస్తారు 30న దర్శనాలు, మొక్కుల చెల్లింపు 31న దేవతల వనప్రవేశంతో మహాజాతర ముగింపు ఫిబ్రవరి 4న తిరుగువారం పండుగ నిర్వహణ

#### 21 శాఖలు – 42,027 మంది సిబ్బంది

భక్తులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా జాతర నిర్వహణకు 21 ప్రభుత్వ శాఖల నుంచి 42,027 మంది అధికారులు, సిబ్బందిని నియమించారు. వీరితో పాటు 2,000 మంది ఆదివాసీ యువత వలంటీర్లుగా సేవలందించనున్నారు. మేడారం ప్రాంతాన్ని 8 పరిపాలనా జోన్లు, 42 సెక్టార్లుగా విభజించి పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేశారు. కమ్యూనికేషన్ కోసం 27 శాశ్వత, 33 తాత్కాలిక మొబైల్ టవర్లు, 450 హై ఫ్రీక్వెన్సీ సెట్లు ఏర్పాటు చేశారు.

#### 1,418 ఎకరాల్లో 42 పార్కింగ్ స్థలాలు

వాహనాల రద్దీ నియంత్రణకు 1,418 ఎకరాల విస్తీర్ణంలో 42 భారీ పార్కింగ్ స్థలాలు సిద్ధం చేశారు. ఆలయ ప్రాంగణం, గద్దెలు, జంపన్నవాగు, ఆర్టీసీ బస్టాండ్, శివరాంసాగర్ తదితర కీలక ప్రాంతాల్లో కంట్రోల్ రూములు, మిస్సింగ్ పర్సన్స్ క్యాంపులు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్స్ ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

#### తాగునీరు - శానిటేషన్ - విద్యుత్ పకడ్బందీ ఏర్పాట్లు

మిషన్ భగీరథ ద్వారా 5,482 తాగునీటి నల్లాలు ఏర్పాటు చేశారు. జంపన్నవాగులో స్నానాలకు 119 డ్రెస్సింగ్ రూములు, నిరంతర క్లోరినేషన్ చేపడుతున్నారు. 5,700 టాయిలెట్లు, మొబైల్ టాయిలెట్లు, 5,000 మంది పారిశుధ్య సిబ్బంది సేవలందిస్తున్నారు. విద్యుత్ సరఫరా కోసం 196 ట్రాన్స్‌ఫార్మర్లు, 911 విద్యుత్ స్తంభాలు, 28 డీజిల్ జనరేటర్లు సిద్ధంగా ఉన్నాయి.

#### మేడారంలోనే మంత్రి సీతక్క మకాం

జాతర ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించేందుకు మంత్రి సీతక్క మేడారంలోనే మకాం వేసి క్యూలైన్లు, స్నానఘట్టాలు, భక్తుల సౌకర్యాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నారు.

#### ముందస్తు భక్త జనసంద్రం

సంక్రాంతి సెలవులు, జాతర సమీపించడంతో ఇప్పటికే మేడారం భక్తులతో కిటకిటలాడుతోంది. సంక్రాంతి సెలవులు ఉండడంతో ఒక్కరోజే 10 లక్షల మందికి పైగా భక్తులు తరలివచ్చినట్లు అధికారులు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుంచి భక్తులు భారీగా హాజరవుతున్నారు. ఆదివారం ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నాయి.



#### రవాణా, వైద్య సేవల్లో స్పెషల్ ఫోకస్

టీజీఆర్టీసీ ద్వారా
**4,000**
బస్సులు
**51,000**
ట్రిప్పులు

ఆరోగ్య సేవల కోసం
**5,192**
మంది వైద్య సిబ్బంది
**30**
అంబులెన్స్ లు
**40**
బైక్ అంబులెన్స్ లు
**50**
పడకల ప్రధాన ఆసుపత్రి

రోజుకు
**30**
మెడికల్ క్యాంపులు

జంపన్నవాగులో భద్రతకు SDRF, గజ ఈతగాళ్లు, సింగరేణి రెస్క్యూ టీమ్స్ మోహరించారు.





# మున్సిపల్‌పై యువత ఫోకస్

- పోటీ చేసేందుకు పలువురి ఆసక్తి
- పార్టీలలో సీనియర్లకు పెద్దపెట వేస్తారా ..? లేక యువతకు ప్రాధాన్యత కల్పిస్తారా..?
- రాజకీయలో తమదైనా ముద్ర వేసేందుకు యువత ముందుకు
- అవకాశం ఇవ్వని యెడల యువకులు రెబల్ గా పోటీ
- ఎవరి ధీమా వారిదే





**ఆమనగల్లు, మహా:** మున్సిపల్ ఎన్నికల పై యువత ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే తమ కాలనిలో సమస్యలపై ప్రశ్నించే గొంతుకలుగా మారుతున్నారు. బరిలోకి దిగేందుకు యువత ఆసక్తి చూపుతున్నది. పోటీ కోసం యువ నాయకత్వం రంగం సిద్ధం చేసుకుంటున్నది. ఒకవైపు ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి యువ నాయకులు చొరవ చూపుతున్నారు. మరోవైపు ముఖ్య నాయకులను కలుస్తూ వారి ఆశీస్సులు పొందేందుకు యత్నిస్తున్నారు.అన్ని రాజకీయ పార్టీల్లోని యువకులు రాజకీయ నాయకులుగా.. ప్రజాప్రతినిధులుగా మారాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.... ఈ సారి జరగబోయే.. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీ. ఆర్.ఎస్, బీజేపీ ప్రధాన రాజకీయ పార్టీల్లో యువత కు ఏ పార్టీ అవకాశం ఎక్కువగా కల్పిస్తుంది.. అనేది ఆసక్తిగా మారింది.కొంత మంది యువకులు తమకు అవకాశం ఇవ్వని యెడల రెబల్ అభ్యర్థులుగా బరిలో ఉండే అవకాశలు ఉన్నాయి.. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ రిజర్వేషన్ ఖరారు చేయడం తో ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది. ముఖ్యంగా ఎన్నికల బరిలో యువత నిలిచేందుకు సిద్ధమవుతున్నారు. తాము నమ్ముకున్న పార్టీల నుండి ఆశించిన విధంగా తమకు గుర్తింపు లభిస్తుందా.. లేదా అన్నది ప్రశ్నర్ధకంగా మారింది. సీనియర్ రాజకీయ నాయకులు ఎక్కువ సంఖ్యలో ఉండటం, అందులో మాజీ ప్రజా ప్రతినిధులు కూడ అధికంగా ఉండటం.. యువకులకు సీనియర్ నేతల నుండి పోటీ ఉండడంతో.. వారి ఆశలకు ప్రతిభందకంగా మారే అవకాశాలు లేక పోలేదు. వివిధ రాజకీయ పార్టీల పెద్దలు మున్సిపల్ ఎన్నికల్లో సీనియర్లకు పెద్దపెట వేస్తారా ..? లేక యువతకు ప్రాధాన్యత కల్పిస్తారా..? అన్నది తేలాలంటే పోటీలో ఉండే అభ్యర్థుల జాబితా వెలువడితే కానీ తెలియని పరిస్థితి నెలకుంది. జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఎక్కువ శాతం యువకులు బరిలో నిలిచేందుకు సిద్ధమవుతున్నారు. ఎన్నికలు ఆర్థిక భారమే : మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారికి ఈసారి ఎన్నికలు ఆర్థిక భారమేనని చెప్పవచ్చు. ఈ ఎన్నికల్లో ఆశావాహులు ఎక్కువమంది బరిలో నిలిచే అవకాశం ఉండడంతో ఎన్నికల నిర్వహణ ఖర్చు కూడా పెరిగే అవకాశం ఉంటుంది. అభ్యర్థి స్థాయి బట్టి కౌన్సిలర్ అభ్యర్థికి ఇరవై లక్షల నుంచి 30 లక్షల వరకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి కనిపిస్తుంది.

**యువత ఉత్సాహం ..**

రాజకీయాలంటే పెద్దగా ఆసక్తి చూపని యువత ధోరణిలో ప్రస్తుతం మార్పు కనిపిస్తున్నది. రాజకీయాల్లోకి రావడానికి మక్కువ చూపుతున్నది. అందుకు ఎన్నికలను అవకాశంగా మలుచుకోవాలని ఎంతో మంది యువకులు భావిస్తున్నారు. అటు రాజకీయ హోదాను అనుభవించేందుకు, అదే సమయంలో ఇటు ప్రజా సేవ చేయొచ్చన్న ఆలోచనతో చాలా మంది యువ నేతలు ఎన్నికలకు సన్నద్ధమవుతున్నారు.మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ ఖరారు కావడం.. వాతావరణం ఒక్క సారిగా మారింది.మున్సిపల్ కేంద్రంలో రాజకీయ వేడి స్పష్టంగా కనిపిస్తోంది. ప్రతి నోట ఎన్నికల మాటే వినిపిస్తోంది.నిరీక్షణ తరువాత ఎట్టకేలకు రిజర్వేషన్ రిలీజ్ కావడంతో అభ్యర్థులంతా అలెర్ట్ అయ్యారు. ఎత్తులకు పైఎత్తులు వేసే విధంగా ఓటర్ దేవుళ్లను, బడా నాయకుల ఆశీర్వాదాలు ఎలా అందుకోవాలనే సమాలోచనలో ఆశావాహులు నిమగ్నమయ్యారు. ప్రధానమైన పదవి కావడంతో అన్ని విధాలుగా అర్హత ఉన్న అభ్యర్థులను ఆయా పార్టీలు అన్వేషిస్తున్నాయి.

## సంచలన వార్తలకు కేరాఫ్ మహా: ఎన్ఎన్ఆర్

### మహా తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ




**ఆమనగల్లు, మహా :** 'మహా 'తెలుగు దినపత్రిక సంచలన వార్తలకు కేరాఫ్ అని ఆకుతోటపల్లి సర్పంచ్ న్యాలపట్ల నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం అమనగల్లు మండల పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామంలో మహా తెలుగు దినపత్రిక రిపోర్టర్ అజీమ్ తో కలిసి 2026 నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ సంచలనాత్మక వార్తా కథనాలు అందిస్తూ,ప్రజాదరణ పొందిన ఏకైక పత్రిక 'మహా తెలుగు 'దినపత్రిక అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు మున్సిపాలిటీలో రిజర్వేషన్ 'జనరల్'




**ఆమనగల్లు, మహా:** రాష్ట్రంలోని మున్సిపల్ ఎన్నికలు 2026లో భాగంగా మున్సిపల్ చైర్మన్ల రిజర్వేషన్లను శనివారం ఖరారు చేశారు.మున్సిపాలిటీల్లో కౌన్సిలర్లుగా పోటీ చేసేందుకు ఇప్పటికే ఆశావహులు సన్నాహాలు చేస్తున్నారు. గతంలో పోటీచేసిన తాజామాజీ కౌన్సిలర్లతో పాటు, ఓడిపోయినవారు, కొత్త అభ్యర్థులు, యువత కౌన్సిలర్ పదవులు దక్కించుకోవాలని ఎదురుచూస్తున్నారు. అందులో భాగంగా ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డుల రిజర్వేషన్ ఖరారు కావడంతో క్షేత్రస్థాయిలో అభ్యర్థులు తమ బలాబలాలను అంచనా వేసుకుంటున్నారు.

**ఆమనగల్లు మున్సిపాలిటీ: 15వార్డుల వివరాలు.....**

ఆమనగల్లు చైర్మన్ జనరల్...

వార్డు నం. వార్డు పేరు

1 చంద్రాయన్ పల్లి తండా (జనరల్ మహిళ)
2 ముర్తుజపల్లి(ఎస్సీ మహిళ )
3 నుచ్చుగుట్ట తండా(జనరల్ మహిళ)
4 జంగారెడ్డిపల్లి(జనరల్)
5 ఎస్సీ కాలనీ జనరల్
6 సాయి నగర్ (గుర్రం గుట్ట) ఎస్టి
7 వెంకటేశ్వర కాలనీ (ఎస్టి)
8 బీసీ కాలనీ (ఎస్సీ జనరల్)
9 విద్యానగర్ కాలనీ(జనరల్)
10విఠాయిపల్లి(జనరల్ మహిళ )
11 ఆదర్శనగర్ కాలనీ (ఎస్టి మహిళ)
12 శాంతినగర్ కాలనీ (బిసి జనరల్)
13శ్రీనివాస కాలనీ (ఎస్టి మహిళ)
14అంబేద్కర్ నగర్,ప్రేమ్ నగర్ (జనరల్)
15 శివాలయం (జనరల్ మహిళ)

ఆమనగల్లు మున్సిపాలిటీలో మొత్తం 16,984మంది ఓటర్లు

**వార్డుల ల వారీగా ఓటర్లు...**

1వ వార్డు 1083
2వ వార్డు 1016
3వ వార్డు 1718
4వ వార్డు 1478
5వ వార్డు 1188
6వ వార్డు 1863
7వ వార్డు 1000
8వ వార్డు 1169
9వ వార్డు 1000
10వ వార్డు 1379
11వ వార్డు 1423
12వ వార్డు 1122
13వ వార్డు 1215
14వ వార్డు 955
15వ వార్డు 1091.




## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

### ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి పలుకుదాం.. జోనల్ కమిషనర్ చంద్రకళ

**రాజేంద్రనగర్, మహా ;** జిహెచ్ఎంసి శంషాబాద్ జోన్ సర్కిల్ 18 పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ బాలికలపాఠశాలో పారిశుద్ధ్య అవగాహన ప్రత్యేక కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. అవగాహన కార్యక్రమానికి జోనల్ కమిషనర్ చంద్రకళ పాల్గొన్నారు. జోనల్ కమిషనర్ మాట్లాడుతూ మూలంలోనే చెత్త వేరు చేయడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం,( రెడిక్యూస్, రియూస్, రీసైకిల్ ) ఆర్ ఆర్ ఆర్, ప్రాముఖ్యతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. హరిత వాతావరణాన్ని కాపాడుకోవడంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో పరిశుభ్రత పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు, డిప్యూటీ ఈఈ ( ఎస్ డబ్ల్యూ ఎం ) అన్నపూర్ణ, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొయినాబాద్ మున్సిపాలిటీ వార్డుల వారిగా రిజర్వేషన్లు ఖరారు

### చైర్మన్ పీఠం ఎస్సీ జనరల్




**మొయినాబాద్ మహా:** మొయినాబాద్ మున్సిపాలిటీ రిజర్వేషన్ల ఖరారు తో ఆశావహుల్లో పెరిగిన జోష్ వార్డుల వారిగా రిజర్వేషన్లు మొయినాబాద్ మున్సిపాలిటీ లో మొత్తం 26 వార్డులు

**రిజర్వేషన్ల వివరాలు**

1వ వార్డు బిసి మహిళ
2వ వార్డు బిసి మహిళ
3వ వార్డు ఎస్సీ మహిళ
4వ వార్డు ఎస్సీ జనరల్
5వ వార్డు జనరల్
6వ వార్డు ఎస్సీ జనరల్
7వ వార్డు జనరల్
8వ వార్డు బిసి జనరల్
9వ వార్డు జనరల్
10వ వార్డు జనరల్ మహిళ
11వ వార్డు ఎస్సి జనరల్
12వ వార్డు జనరల్
13వ వార్డు జనరల్ మహిళ
14వ వార్డు ఎస్సి జనరల్
15వ వార్డు జనరల్ మహిళ
16వ వార్డు ఎస్సీ మహిళ
17వ వార్డు జనరల్ మహిళ
18వ వార్డు జనరల్ మహిళ
19వ వార్డు బిసి జనరల్
20వ వార్డు ఎస్సీ మహిళ
21వ వార్డు జనరల్ మహిళ
22వ వార్డు జనరల్
23వ వార్డు ఎస్టీ జనరల్
24వ వార్డు బిసి జనరల్
25వ వార్డు జనరల్ మహిళ
26వ వార్డు జనరల్ మహిళ

## ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్



**ఆమనగల్లు, మహా:** సంక్రాంతి పండుగ పురస్కరించుకుని మాడ్గుల మండలం నాగిళ్ల గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ కి గెలుపొందిన జట్లకు స్పాన్సర్లు సురమళ్ల సుభాష్ మొదటి బహుమతిగా 10000/,రెండవ బహుమతిగా 6000/(ఆరు వేలరూపాయలు) రూపాయలు అందజేశారు.. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు మెడల్స్, మెమంటోలు అందించారు.ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాజీ మార్కెట్ డైరెక్టర్ సురమళ్ళ సుభాష్ మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు, శారీరక దృఢత్వం వస్తుందని,కష్టపడితే గ్రామీణ క్రీడాకారులకు కూడా రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రస్తుత సమాజంలో నిత్యం ఒత్తిడికి గురై ఇబ్బందులు పడుతున్న సందర్భములో మానసికంగా బలంగా తయారయ్యే అవకాశం ఉందన్నారు. యువత చెడుమార్గంలో వెళ్లకుండా ఆరోగ్యాన్ని కాపాడుకొని తమ తమ కుటుంబాలకు అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి,ఉప సర్పంచ్ కంచనపల్లి సత్తయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ సురమల్ల సుభాష్,వార్డు సభ్యులు బొల్లు కృష్ణ, బండ శ్రీనివాస్, నాయకులు డాక్టర్ వెంకటేశ్, అశోక్ గౌడ్, బందేల జగన్, నాగిళ్ల మహేష్, ప్రవీణ్ రెడ్డి మరియు ఆర్గనైజర్లు రమేష్ యాదవ్, వంశీ, శ్రీధర్, శివ, సాయి, కార్తీక్, నెహ్రూ, నవీన్, కార్తీక్ క్రీడాకారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదాలు నివారించాలి

### ట్రాఫిక్ అవగాహన సదస్సులో ట్రాఫిక్ సీఐ ప్రమోద్ కుమార్

**రాజేంద్రనగర్ మహా ;** ఆర్ జి ఐ ఏ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తొండుపల్లి గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. శంషాబాద్ ట్రాఫిక్ సీఐ ప్రమోద్ కుమార్, ఆధ్వర్యంలో రోడ్డు భద్రత ట్రాఫిక్ అవగాహన సదస్సులో తీసుకోవలసిన జాగ్రత్తలను ట్రాఫిక్ ఎస్ఐ రమేష్ గ్రామస్తులకు వివరించారు. గ్రామాలో యువకుల పెద్దలకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించి, వారికి అరైవ్ అలైవ్, సీట్ బెల్ట్ ప్రాముఖ్యత వాహనంలో ముందు, వెనుక సీట్లలో కూర్చునే ప్రయాణీకులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలి. డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్ మాట్లాడటం ప్రాణాపాయానికి దారితీస్తుందని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడపరాదు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. తప్పు మార్గంలో ప్రయాణించడంతో సిగ్నల్ జంపింగ్, స్టాప్ లైన్ దాటడం వంటివి చేయకూడదని సూచించారు. హైవేలపై ఆటోల ప్రయాణం, ఓవర్‌లోడింగ్, ఎడమ వైపు నుండి ఓవర్‌టేక్ చేయడం మరియు హై బీమ్ లైట్ల వాడకం వల్ల కలిగే ప్రమాదాల పై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత , ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలన్నారు.

## ప్లాస్టిక్ కి స్వస్తి పలుకుదాం..

### క్లీన్ అండ్ గ్రీన్ కాలనీ నిర్మిద్దాం.. అసోసియేషన్ సభ్యులు




**రాజేంద్రనగర్, మహా ;** స్వచ్ఛభారత్ లో భాగంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీ గుడా హౌసింగ్ బోర్డు కాలనీలో స్వచ్ఛతాయి ఈ సేవాలో రోడ్లపై చెత్త ప్లాస్టిక్ కవర్లుతో, సంచులలో చెత్త వేయడం వల్ల జరిగే నష్టాల గురించి కాలనీ ప్రజలకు హౌసింగ్ బోర్డ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆడికే రాజు, జిహెచ్ఎంసి సిబ్బంది, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హనుమాన్లు వీరేశంలు శనివారం అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగంపై జరిగే నష్టలను వివరిస్తూ ప్లాస్టిక్ ని వాడొద్దంటూ కాలనీ వాసులతో ప్రతిజ్ఞ చేయించారు.

## మున్సిపాలిటీల వార్డు స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి.నారాయణరెడ్డి
- బీసీలకు 38 శాతం రిజర్వేషన్ కల్పించిన ప్రభుత్వం
- గతంలో కంటే భిన్నంగా రిజర్వేషన్లు
- జిల్లాలో ఐదు చైర్మన్ స్థానాలకు జనరల్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలను నిర్వహించే క్రమంలో, శనివారం 121 మున్సిపాలిటీలకు, వార్డులకు రిజర్వేషన్లను ఖరారు చేసింది. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా కొనసాగిన ప్రక్రియ, రంగారెడ్డి జిల్లాలో ఏడు మున్సిపాలిటీలు ఉండగా, అందులో ఐదు మున్సిపాలిటీలు జనరల్ స్థానాన్ని కేటాయించగా, ఒక స్థానం బీసీకి, మరొక స్థానం ఒక ఎస్సీకి కేటాయించడం జరిగింది. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా జిల్లాలోని ఆమనగల్, చేవెళ్ళ, ఇబ్రహీంపట్నం, మొయినాబాద్, షాద్ నగర్, శంకర్ పల్లి మున్సిపాలిటీల వార్డు స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ రిజర్వేషన్ లు ఖరారు చేయడం జరిగిందని, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డిపిఓ సురేశ్ మోహన్ లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు. జిల్లాలోని ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డులు, చేవెళ్ళ మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులు, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులు, మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 26 వార్డులు, షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 28 వార్డులు, శంకర్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డుల స్థానాల కోసం ఎస్.టి, ఎస్టీ(మహిళా), ఎస్.సి, ఎస్సీ (మహిళా), బి.సి, బీసీ(మహిళా), అన్ రిజర్వుడు, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీల రిజర్వేషన్లను వీడియో రికార్డింగ్ మధ్యన, నిబంధనలను అనుసరిస్తూ ఖరారు చేశారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో 7 వార్డులకు, చేవెళ్ళ మున్సిపాలిటి పరిధిలో 9 వార్డులకు, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటి పరిధిలో 12 వార్డులకు, మొయినాబాద్ మున్సిపాలిటి పరిధిలో 13 వార్డులకు, షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలో 14 వార్డులకు, శంకర్ పల్లి మున్సిపాలిటి పరిధిలో 7 వార్డులకు మహిళా కేటగిరికీ కేటాయించడం జరిగినదని తెలిపారు. డెడికేషన్ కమిషన్ నివేదికను అనుసరిస్తూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా రిజర్వేషన్ కేటాయింపులు చేశామని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. ఖరారైన రిజర్వేషన్ల వివరాలను ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు నివేదించడం జరుగుతుందని తెలిపారు. ఈ రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియలో జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, డిపిఓ సురేశ్ మోహన్, పిడి మెప్మా వెంకట నారాయణ, అమన్ గల్, చేవెళ్ళ, ఇబ్రహీంపట్నం, మొయినాబాద్, షాద్ నగర్, శంకర్ పల్లి మున్సిపల్ కమిషనర్లు ఎస్.వెంకటేష్, ఏ. యోగేశ్, వి.సునీత, బి.సత్యనారాయణ రెడ్డి, ఏం.శంకర్, ఎండికే మొయిజుద్దీన్, సిపిఐ నుండి పాలమాకుల జంగయ్య, పానుగంటి పర్వతాలు, సిపిఐ(ఏం) నుండి బోడ సామెల్, సిహెచ్.ఎల్లేష, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి చల్లా నర్సింహా రెడ్డి, బండారి అగిరెడ్డి, జంగారెడ్డి, బిఆర్ఎస్ నుండి మదుపు వేణుగోపాల్, నిట్టూ జగదీశ్వర్, వెంకట్ రెడ్డి, బిజెపి నుండి విజయ్ కుమార్, దేవేందర్ రెడ్డి, కొండా మధుకర్ రెడ్డి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు, పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

### శారీరకంగా మానసికంగా ఎదగడానికి క్రీడలు తోడ్పడతాయి.. ఎమ్మార్వో బొమ్మ రాములు




**రాజేంద్రనగర్ మహా ;** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శివరాంపల్లి నుంచి ఉపాధ్యాయలు విద్యార్థిని, విద్యార్థులతో కలిసి రాజేంద్రనగర్ తాసిల్దార్ బొమ్మ రాములు సీఎం కప్ టార్చు ర్యాలీని శనివారం ప్రారంభించారు. సందర్భంగా తాసిల్దార్ బొమ్మ రాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సాహించాలనె ఉద్దేశంతో మండల్ లెవెల్ జనవరి28 నుండి 31 వరకు, శాసన సభ నియోజకవర్గ లెవెల్, ఫిబ్రవరి 3 నుండి 5వరకు, జిల్లాస్థాయి, ఫిబ్రవరి 9 నుండి 12వరకు జరుగుతాయి అని తెలిపారు. సీఎం కప్ క్రీడల్లో పాల్గొనాలి అనుకునే వారు ఆన్లైన్లో లో పేరు నమోదు చేసుకోవాలి అన్నారు. ఆన్లైన్లో పేరు లేని వాళ్ళు జోనల్ జిల్లా స్థాయికి అర్హులు కారు అని తెలిపినారు. విద్యార్థిని విద్యార్థులు అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. రాజేంద్రనగర్ జోనల్ ఇన్చార్జి గాంగ్య నాయక్ మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వం ఉత్తేజం వస్తుంది. జాతీయస్థాయిలో సర్టిఫికెట్ పొందిన క్రీడాకారులకు ఉద్యోగాలలో 2% శాతం రిజర్వేషన్ ఉంటుందన్నారు. ఈ క్రీడా ర్యాలీ శివరాంపల్లి హైస్కూల్ నుండి 294 ఫిల్లర్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్య క్రమంలో జిల్లా క్రీడా అధికారి వెంకటేశ్వర్లు ఎంఈఓ శంకర్ రాతోడ్, పాఠశాల హెచ్.ఎం. శ్రీను నాయక్ నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,జోనల్ సెక్రటరీ గాంగ్య నాయక్, యూనియన్ నాయకులు సుదర్శన్, యాదగిరి,జనార్దన్ చారి, జ్యోతి, ఉపాధ్యాయులు సరళమ్మ,నర్సింహా చారి, సుధాకర్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కప్ క్రీడలకు దరఖాస్తు చేసుకోవాలి: ఎంపిడిఓ

**ఆమనగల్లు, మహా:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడాపోటీలకు ఈనెల 19లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో కుసుమా మాధురి కోరారు. శనివారం ఆమనగల్లు ఎంపీడీవో కార్యాలయంలో ఆమె అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అండర్14 విభాగంలో కబడ్డీ, ఖోఖో,వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఎంఈఓ పాండు, ఎంపీఓ లక్ష్మణ్, పీఈటీలు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

## పార్టీలో చేరిన భోరజ్, సిర్సన్న బీఆర్ఎస్ బీజేపీ నాయకులు కార్యకర్తలు.. కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించిన కంది శ్రీనివాస రెడ్డి

**ఆదిలాబాద్ మహా :** కొరటా చెనాక బ్యారేజీ కింద ఇక ఆయకట్టుకు సాగునీరు అందుతుందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.సీయం రేవంత్ రెడ్డి హత్తిఘాట్ వద్ద పంప్ హౌజ్ ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు.శనివారం భోరజ్ మండల కేంద్రంలో జరిగిన భారీ చేరికల కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. భోరజ్ మండల కేంద్రంలో శాంతన్ రావు ,సిర్సన్నలో నాయుడి ప్రకాష్ ఆధ్వర్యంలో రెండు గ్రామాల నుండి బీఆర్ఎస్ , బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు ఆకర్షితులై, సీయం రేవంతన్న సుపరిపాలన చూసి గ్రామాలనుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతుండటం శుభపరిణామమన్నారు.తెలంగాణ లోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని కాంక్షించి ప్రజా పాలన అందిస్తుందన్నారు. ఆదిలాబాద్ పై సీయం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేయనున్నారని తెలిపారు. నిర్మల్ సభలో ఆదిలాబాద్ కు వరాలు కురిపించారన్నారు.ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , రెండువందల యూనిట్ల వరకు ఉచిత కరెంట్ , ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా , రుణమాఫీ , స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు, పేదలకు సన్నబియ్యం, 10లక్షల వరకు ,ఆరోగ్యశ్రీబీమా లాంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రజా పాలన అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, స్టేట్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ రంగినేని శాంతన్ రావు, సర్పంచులు రవీందర్,ఇందూర్ సునీత వామన్, ఉపసర్పంచ్ మామిడి వెంకట్ రెడ్డి,అల్చేట్టి నాగన్న, నాగర్కర్ శంకర్, శ్రీలేఖ , ప్రశాంత్, ఎం ఏ.షకీల్,నాగన్న,నిఖిలేష్ భోరజ్ మండల నాయకులు రాజేశ్వర్, రాజారెడ్డి,దీపక్ రావు,మునిగెల విట్టల్,అల్లూరి భూమారెడ్డి ,నాయిడి ప్రకాష్, మామిడి మల్లారెడ్డి, విట్టల్ రెడ్డి,బెల్లూరి రాంరెడ్డి, నర్ర విట్టల్ , నాగన్న, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం




**ఆదిలాబాద్ మహా:** ఆదిలాబాద్ జిల్లా భోరజ్ మండలంలో ఉన్న కొరటా చెనకా ప్రాజెక్టుకు మాజీ మంత్రివర్యులు స్వర్గీయ చిలుకూరి రామచంద్రారెడ్డి పేరు పెట్టినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి శ్రేణులతో కలిసి పాలాభిషేకం చేసారు. శనివారం భోరజ్ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకి చిత్రపటాలతో పాటు ఆదిలాబాద్ జిల్లాలో ప్రాజెక్టుల కోసం ,జిల్లా ప్రజల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేసిన చిలుకూరి రామచంద్రారెడ్డి ఫ్లెక్సీలకు కంది శ్రీనివాస పార్టీ శ్రేణులు పాలభిషేకం చేసారు.

## ఆలయ ఆవరణలో నూతన షెడ్ ను ప్రారంభించిన కంది శ్రీనివాస రెడ్డి



**ఆదిలాబాద్ మహా:** భోరజ్ మండల కేంద్రంలోని శ్రీ సీతారాముల ఆలయాన్ని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాస రెడ్డి సందర్శించారు. నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీతో పాటు స్థానిక శ్రేణులు ఆయనను ఘనంగా సత్కరించారు.అనంతరం ఆలయ ఆవరణలో ఎస్టీఎఫ్ నిధులతో నిర్మించిన నూతన షెడ్ ను కంది శ్రీనివాస రెడ్డి రిబ్బన్ కట్ చేసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, స్టేట్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ రంగినేని శాంతన్ రావు, సర్పంచులు రవీందర్,ఇందూర్ సునీత వామన్, ఉపసర్పంచ్ మామిడి వెంకట్ రెడ్డి,అల్చేట్టి నాగన్న, నాగర్కర్ శంకర్, శ్రీలేఖ , ప్రశాంత్, ఎం ఏ.షకీల్,నాగన్న,నిఖిలేష్ భోరజ్ మండల నాయకులు రాజేశ్వర్, రాజారెడ్డి,దీపక్ రావు,మునిగెల విట్టల్,అల్లూరి భూమారెడ్డి,నాయిడి ప్రకాష్, మామిడి మల్లారెడ్డి, విట్టల్ రెడ్డి,బెల్లూరి రాంరెడ్డి, నర్ర విట్టల్ , నాగన్న, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు

**ఆదిలాబాద్ మహా :** త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ లను ఖకారు చేసారు. శనివారం ఆయా జిల్లాల కలెక్టర్లు వారి సమావేశ మందిరాలలో మున్సిపల్ అధికారులతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మున్సిపల్ వార్డుల వారీగా లాటరీ పద్ధతిలో రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు. జిల్లాల కలెక్టర్లు స్వయంగా లాటరీ తీసి మహిళా రిజర్వేషన్లతో పాటు ఆయా వార్డుల రిజర్వేషన్ లను ఖరారు చేశారు

**ఆదిలాబాద్ మున్సి పాలిటీ**

వార్డు 1 ఎస్సీ మహిళ
వార్డు 2 జనరల్
వార్డు 3 బీసీ మహిళ
వార్డు 4 జనరల్
వార్డు 5 జనరల్ మహిళ
వార్డు 6 జనరల్ మహిళ
వార్డు 7 బీసీ మహిళ
వార్డు 8 ఎస్సీ
వార్డు 9 ఎస్టీ మహిళ
వార్డు 10 బీసీ మహిళ
వార్డు 11 ఎస్సీ మహిళ
వార్డు 12 ఎస్టీ
వార్డు 13 జనరల్ మహిళ
వార్డు 14 ఎస్టీ
వార్డు 15 జనరల్ మహిళ
వార్డు 16 జనరల్ మహిళ
వార్డు 17 ఎస్సీ
వార్డు 18 ఎస్సీ
వార్డు 19 జనరల్
వార్డు 20 బీసీ
వార్డు 21 జనరల్
వార్డు 22 జనరల్
వార్డు 23 జనరల్
వార్డు 24 బీసీ
వార్డు 25 జనరల్ మహిళ
వార్డు 26 బీసీ
వార్డు 27 జనరల్
వార్డు 28 జనరల్
వార్డు 29 జనరల్ మహిళ
వార్డు 30 జనరల్
వార్డు 31 బీసీ మహిళ
వార్డు 32 బీసీ మహిళ
వార్డు 33 బీసీ
వార్డు 34 జనరల్
వార్డు 35 జనరల్ మహిళ
వార్డు 36 బీసీ మహిళ
వార్డు 37 జనరల్ మహిళ
వార్డు 38 బీసీ మహిళ
వార్డు 39 జనరల్ మహిళ
వార్డు 40 జనరల్
వార్డు 41 జనరల్ మహిళ
వార్డు 42 ఎస్సీ మహిళ
వార్డు 43 బీసీ
వార్డు 44 బీసీ
వార్డు 45 జనరల్ మహిళ
వార్డు 46 బీసీ
వార్డు 47 జనరల్
వార్డు 48 జనరల్ మహిళ
వార్డు 49 బీసీ

ఇక ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జనరల్ మహిళకు రిజర్వు అయింది.

**నిర్మల్ మున్సిపాలిటీ**

వార్డులు
1 ఎస్సీ
2 బీసీ మహిళ
3 జనరల్
4 జనరల్
5 బీసీ మహిళ
6 బీసీ,
7 బీసీ మహిళ
8 జనరల్
9 బీసీ, 10 ఎస్సీ
11 ఎస్సీ మహిళ
12 జనరల్ మహిళ
13 బీసీ
14 జనరల్ మహిళ
15 ఎస్టీ, 16 జనరల్
17 జనరల్ మహిళ
18 జనరల్
19 జనరల్ మహిళ
20 జనరల్ మహిళ
21 బీసీ మహిళ
22 బీసీ, 23 బీసీ మహిళ
24 జనరల్ మహిళ
25 జనరల్, 26 బీసీ మహిళ
27 బీసీ మహిళ, 28 జనరల్
29 జనరల్ మహిళ
30 జనరల్
31 బీసీ
32 జనరల్ మహిళ
33 జనరల్
34 బీసీ
35 జనరల్ మహిళ
36 జనరల్ మహిళ
37 బీసీ
38 బీసీ మహిళ
39 బీసీ
40 జనరల్ మహిళ
41 జనరల్ మహిళ
42 బీసీ

కాగా నిర్మల్ పురపాలక చైర్మన్ ను జనరల్ మహిళకు కేటాయించారు.

**ఖానాపూర్ మున్సిపాలిటీ**

వార్డులు
1 జనరల్ మహిళ
2 ఎస్సీ, 3 జనరల్ మహిళ
4 జనరల్, 5 ఎస్సీ మహిళ
6 బీసీ, 7 బీసీ, 8 జనరల్ మహిళ
9 జనరల్ మహిళ
10 బీసీ మహిళ
11 జనరల్, 12 ఎస్టీ

ఇక ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ జనరల్ కు రిజర్వ్ అయింది.

**ఆసిఫాబాద్ మున్సిపాలిటీ**

1 ఎస్సీ జనరల్
2 బీసీ జనరల్
3 బీసీ జనరల్
4 ఎస్టీ జనరల్
5 బీసీ మహిళ
6 జనరల్
7 జనరల్ మహిళ
8 బీసీ మహిళ
9 జనరల్
10 ఎస్సీ జనరల్
11 బీసీ జనరల్
12 ఎస్టీ మహిళ
13 జనరల్ మహిళ
14 జనరల్ మహిళ
15 జనరల్
16 ఎస్సీ మహిళ
17 జనరల్
18 జనరల్ మహిళ
19 జనరల్ మహిళ
20 జనరల్ మహిళ

ఆసిఫాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ బీసీ జనరల్ కు రిజర్వ్ అయింది.

**కాగజ్‌నగర్ మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లు**

1వ వార్డు - బీసీ మహిళ
2వ వార్డు - ఎస్సీ
3వ వార్డు - బీసీ మహిళ
4వ వార్డు - బీసీ మహిళ
5వ వార్డు - జనరల్
6వ వార్డు - జనరల్ మహిళ
7వ వార్డు - జనరల్ మహిళ
8వ వార్డు - జనరల్
9వ వార్డు - జనరల్ మహిళ
10వ వార్డు - జనరల్
11వ వార్డు - జనరల్
12వ వార్డు - ఎస్సీ మహిళ
13వ వార్డు - బీసీ మహిళ
14వ వార్డు - జనరల్ మహిళ
15వ వార్డు - బీసీ
16వ వార్డు - బీసీ
17వ వార్డు - బీసీ
18వ వార్డు - జనరల్ మహిళ
19వ వార్డు - ఎస్సీ మహిళ
20వ వార్డు - జనరల్ మహిళ
21వ వార్డు - జనరల్ మహిళ
22వ వార్డు - బీసీ
23వ వార్డు - జనరల్ మహిళ
24వ వార్డు - జనరల్
25వ వార్డు - ఎస్సీ
26వ వార్డు - జనరల్
27వ వార్డు - జనరల్ మహిళ
28వ వార్డు - ఎస్సీ
29వ వార్డు - బీసీ
30వ వార్డు - ఎస్టీ

కాగా కాగజ్ నగర్ మున్సిపాలిటీ బీసీ మహిళ కు కేటాయించారు.

మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారైన నేపథ్యంలో ఆదిలాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరం వద్ద సందడి నెలకొంది. వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలతో ప్రాంగణమంతా కొలహాల వాతావరణం నెలకొంది. రిజర్వేషన్లపై ఆశావహుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొనగా కొందరికి రిజర్వేషన్లు సానుకూలంగా.. మరికొందరికి ప్రతికూలంగా మరాయి. దీంతో రిజర్వేషన్ అనుకూలంగా వచ్చిన వారు సంతోషం వ్యక్తం చేస్తుండగా.. అనుకూలంగా రానివారు నిరాశకు గురి అయ్యారు.



## జిల్లా కేంద్రంలోని తొమ్మిదో వార్డులో ఎమ్మెల్యే పర్యటన...

**నాగర్‌కర్నూల్ జిల్లా మహా:** కేంద్రంలోని 9వ వార్డులో మన ప్రియతమ నేత, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని పలు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వార్డులోని పర్యటించి, ఇటీవల పూర్తయిన నూతన రహదారులు మరియు డ్రైనేజీ పనులను పరిశీలించారు. అనంతరం రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు దెబ్బతిన్న పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే తక్షణమే రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా నాణ్యమైన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి వార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే డా. రాజేష్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.



## పాలమూరు జిల్లాలో ఐఐఐటీ శంకుస్థాపన...

కలం జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా: పాలమూరు లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ.శ్రీ. ఎనుముల రేవంత్ రెడ్డి కి స్వాగతం పలికిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి. తదనంతరం ముఖ్యమంత్రి తో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, బహిరంగసభలో పాల్గొన్న నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి.





# కంది శ్రీనివాస రెడ్డి పరామర్శలు

**ఆదిలాబాద్ మహా:** బాధలో దుఖంలో ఉన్న కుటుంబాలకు ధైర్యం చెబుతూ అండగా నిలబడతారు ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి.ఆప్తులను కుటుంబ సభ్యులను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్న కుటుంబాలకు , అనారోగ్యంతో బాధపడుతున్న వారి చెంతకు వెళ్లి పరామర్శించి నేనున్నానంటూ కొండంత భరోసా కల్పిస్తారు. భోరజ్ మండల కేంద్రంలో ఇటీవల పొద్దుకూరి నాగమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె నివాసంలో కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు. అనంతరం దుర్వే నాగారావు పక్షవాతం తో బాధ పడుతుంటే పరామర్శించి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# మున్సిపాలిటీలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి

**మంచిర్యాల, మహా :** మంచిర్యాల జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను అభివృద్ధి చేస్తామని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజు, మందమర్రి మండల తహసిల్దార్ సతీష్‌లతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, చెన్నూర్ నియోజకవర్గంలో ప్రతి మున్సిపాలిటీ,గ్రామాన్ని అనుసంధానం చేస్తూ అంతర్గత రహదారులు నిర్మించడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు పథకం ఫలాలు అందించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అమృత్ పథకంలో



ఇంటింటికీ నల్లా కనెక్షన్ ద్వారా నిరంతరం శుద్ధమైన త్రాగునీటిని అందించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 1వ వార్డు అల్లూరినగర్‌లో 73 లక్షల 46 వేల రూపాయలు, 2వ వార్డు తిలక్‌నగర్‌లో 72 లక్షల 56 వేల రూపాయలు, 7వ వార్డులో 72 లక్షల 56 వేల రూపాయలు, 8వ వార్డు చైతన్య కాలనీలో 1 కోటి 89 లక్షల రూపాయలు, 9వ వార్డు ఆర్.ఆర్. నగర్‌లో 46 లక్షల రూపాయలు, న్యూ తిమ్మాపూర్‌లో 52 లక్షలు 50 వేల రూపాయలు, ఓల్డ్ తిమ్మాపూర్‌లో 44 లక్షల 50 వేల రూపాయలు, 12వ వార్డు గాంధీనగర్ ప్రాంతంలో 6 లక్షలు 17 వేల రూపాయలు, 13వ వార్డు ఆమ్‌నగర్ ప్రాంతంలో 6 లక్షల 17 వేల రూపాయలు, 14వ వార్డు మల్లికార్జున నగర్ ప్రాంతంలో 27 లక్షల 22 వేల రూపాయలు, 16వ వార్డు గంగా కాలనీలో 34 లక్షల 64 వేల రూపాయల అంచనా వ్యయంతో టి.యు.ఎఫ్.ఐ.డి.సి., డి.ఎం.ఎఫ్.టి., సి.ఎస్.ఆర్., నగర అభివృద్ధి నిధులతో పనులు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో గల ప్రతి ప్రాంతాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులను ప్రణాళికబద్ధంగా వినియోగించి పనులను త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వచ్చే వేసవిలో ప్రతి ఇంటికి నిరంతరం త్రాగునీటిని అందించేందుకు అమృత్ పథకం క్రింద నీటి ట్యాంకులు, ఇతర అనుబంధ పనులను చేపట్టి కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు కనీస అవసరాలను తీర్చేందుకు అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# భారత్ నుంచి 100 దేశాలకు.. ఈ కారు గురించి తెలుసా?



మారుతి సుజుకి కంపెనీ.. భారతదేశంలో తయారు చేసిన తన విక్టోరిస్ కారు ఎగుమతులను ప్రారంభించింది. 450 వాహనాల మొదటి బ్యాచ్ ఇటీవల ముంద్రా & పిపావావ్ ఓడరేవుల నుంచి రవాణా తరలించింది. అయితే సంస్థ ఈ కారును 'అక్రాస్' పేరుతో గ్లోబల్ మార్కెట్లో విక్రయించనుంది. మారుతి సుజుకి విక్టోరిస్ కారును లాటిన్ అమెరికా, ఆఫ్రికా, మధ్యప్రాచ్యంలోని 100 కంటే ఎక్కువ దేశాలకు ఎగుమతి చేయాలని యోచిస్తోంది. ఈ సందర్భంగా.. కంపెనీ ఎండీ & సీఈఓ హిసాషి టకేయుచి మాట్లాడుతూ, ''మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్'' అనే దార్శనికత ద్వారా ఎగుమతి చేస్తున్నాము. 2025లో దేశం నుంచి 3.9 లక్షల వాహనాలను ఎగుమతి చేసి.. వరుసగా ఐదవ సంవత్సరం భారతదేశపు నంబర్ వన్ ప్యాసింజర్ వాహన ఎగుమతిదారుగా అవతరించామని అన్నారు. ఈ ఏడాది ఈవిటారా ద్వారా ఎగుమతులను ప్రారంభించామని పేర్కొన్నారు.

**విక్టోరిస్ కారు గురించి**

మారుతి సుజుకి విక్టోరిస్.. మంచి డిజైన్, లేటెస్ట్ ఫీచర్స్ పొందుతుంది. ఈ కారు ధరలు రూ.10.50 లక్షల నుంచి రూ. 19.98 లక్షల మధ్య (ఎక్స్‌షోరూమ్) ఉంది. ఇది మొత్తం మూడు పవర్‌ట్రెయిన్ ఎంపికలతో లభిస్తుంది. ఇందులోని 1.5లీటర్ పెట్రోల్ ఇంజిన్ మైల్డ్‌హైబ్రిడ్, స్ట్రాంగ్ హైబ్రిడ్, CNG టెక్నాలజీతో అందుబాటులో ఉంటుంది. ఇంజిన్ 5స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్, 6స్పీడ్ ఆటోమేటిక్ యూనిట్, eCVT ట్రాన్స్‌మిషన్ ఎంపికలతో అందుబాటులో ఉంటుంది. మైల్డ్‌హైబ్రిడ్ టెక్‌తో కూడిన 1.5లీటర్ ఇంజిన్ 5స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్ & 6స్పీడ్ ఆటోమేటిక్ యూనిట్‌తో లభిస్తుంది. స్ట్రాంగ్ హైబ్రిడ్ వెర్షన్ eCVTని పొందుతుంది, పెట్రోల్CNG మోడల్ 5స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్‌తో వస్తుంది. ఇవన్నీ మంచి పనితీరును అందిస్తాయి.

## అంబానీ నెల కరెంట్ బిల్లు..
# లగ్జరీ కారే కొనేయొచ్చు!





భారతదేశంలో అత్యంత సంపన్నుడైన అంబానీ గురించి, వారు నివసించే భవనం అంటిలియా (Antilia) గురించి చాలా విషయాలు తెలిసే ఉంటాయి. అయితే.. సుమారు రూ. 15,000 కోట్ల కంటే ఎక్కువ విలువైన ఈ భవనానికి నెలకు ఎంత కరెంట్ బిల్ వస్తుందో బహుశా చాలామందికి తెలిసుండకపోవచ్చు. ఈ కథనంలో ఆ వివరాలు తెలుసుకుందాం. 2010లో అంబానీ.. ముంబయిలోని 'అంటిలియా'కు మారిన తరువాత, మొదటి నెలలో 637240 యూనిట్ల విద్యుత్తును వినియోగించినట్లు, దీనికోసం కరెంట్ బిల్ ఏకంగా రూ.70,69,488గా చెల్లించినట్లు కొన్ని నివేదికలు చెబుతున్నాయి. ఈ బిల్లును సకాలంలో చెల్లించడం వల్ల.. అంబానీకి రూ.48,354 డిస్కౌంట్ కూడా లభించిందని సమాచారం. అంటిలియా భవనం ఉపయోగించే కరెంట్ దాదాపు 7000 సగటు ముంబై గృహాల నెలవారీ విద్యుత్ వినియోగానికి సమానం.

**అంటిలియా ప్రత్యేకతలు**

ముంబై నగరంలో నిర్మించిన.. ముఖేష్ & నీతా అంబానీల కలల సౌధం సుమారు 27 అంతస్తులలో ఉంది. ఇది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ప్రైవేట్ ఇళ్లలో ఒకటి కూడా. దీనిని లగ్జరీ, లేటెస్ట్ వాస్తుశిల్పానికి, భారతీయ సంప్రదాయానికి నెలవుగా నిర్మించుకున్నారు. ఈ లగ్జరీ భవనంలో.. 49 బెడ్ రూములు, ఐస్‌క్రీం పార్లర్, గ్రాండ్ బాంకెట్ హాల్, ఒక స్నో రూమ్, ఒక ప్రైవేట్ థియేటర్, తొమ్మిది లిఫ్టులు, మూడు హెలిప్యాడ్‌లు, వాహనాలను పార్కింగ్ చేసుకోవడానికి కావలసిన ప్రత్యేక సదుపాయాలు ఉన్నాయి. రిక్టర్ స్కేలుపై 8 తీవ్రతతో వచ్చే భూకంపాలను సైతం తట్టుకునేలా ఈ నివాసాన్ని రూపొందించారు.

**ఔట్ డోర్ ఏసీ లేదు!**

ఔట్ డోర్ ఏసీ ఎందుకు లేదు? అనే విషయానికి వస్తే.. సాధారణ ఏసీ ఉపయోగించడం వల్ల, భవనం అందం తగ్గిపోతుందని.. ప్రత్యేకంగా సెంట్రలైజ్డ్ కూలింగ్ సిస్టం ఏర్పాటు చేశారు. దీనికోసం ప్రత్యేకమైన టెక్నాలజీ ఉపయోగించినట్లు సమాచారం. ఇది భవనంలో పువ్వులు, ఇంటీరియర్, పాలరాతిని కాపాడుతుంది. యాంటిలియాలో ఎవరు అడుగుపెట్టినా.. ఉష్ణోగ్రతలో ఎలాంటి మార్పు ఉండదు. ఇక్కడ ఏసీ అనేది వ్యక్తిగత సౌకర్యం కోసం కాకుండా.. భవంతి నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసారు. కాబట్టి ఇక్కడ ఔట్ డోర్ ఏసీ కనిపించదు.

# 54878 ఇళ్లు.. ఫర్ సేల్!



ఒకవైపు హైదరాబాద్‌లో గృహ విక్రయాలు వృద్ధి చెందుతున్నప్పటికీ.. మరోవైపు అమ్ముడుపోకుండా ఉన్న ఇళ్లు(ఇన్వెంటరీ) కూడా పెరుగుతూనే ఉన్నాయి. గతంలో ప్రారంభమైన అందుబాటు, మధ్యస్థ ధరల ఇళ్ల వాటా అధికంగా ఉండటమే ఇన్వెంటరీ పెరుగుదలకు ప్రధాన కారణం. ప్రస్తుతం నగరంలో 54,878 యూనిట్ల ఇన్వెంటరీ ఉంది. వీటి విక్రయానికి 5.8 త్రైమాసికాల సమయం పడుతుంది. గతేడాదితో పోలిస్తే ఇన్వెంటరీ 4 శాతం మేర పెరిగింది. ముంబై, ఎన్‌సీఆర్(ఢిల్లీ) ల తర్వాతే అత్యధికం మన దగ్గరే ఇన్వెంటరీ అధికంగా ఉండటం గమనార్హం. రూ.కోటి కంటే తక్కువ ధర ఉన్న ఇళ్లు అమ్ముడుపోని స్టాక్‌లో అధికంగా ఉన్నాయి. రూ.50 లక్షల నుంచి రూ.కోటి ధర ఉన్న ఇళ్లు ఏకంగా 20,069 యూనిట్లున్నాయి. వీటి విక్రయానికి 7.4 త్రైమాసికాలు పడుతుంది. ఇక, రూ.50 లక్షల కంటే తక్కువ ధర ఉన్న ఇళ్లు 5,638 ఉన్నాయి. వీటి అమ్మకానికి ఏకంగా 10.4 త్రైమాసికాలు పడుతుంది. అఫర్డబుల్ ఇళ్ల కొనుగోలుదారులు తక్కువగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. అయితే రూ.50 లక్షల కంటే తక్కువ ధర ఉండే ఇళ్ల వాటా గణనీయంగా తగ్గాయి. 2024 హెచ్-2తో పోలిస్తే ఈ విభాగం వాటా 3 శాతం నుంచి 1 శాతానికి తగ్గగా.. రూ.50 లక్షల నుంచి రూ.కోటి రేటు ఉన్న యూనిట్ల లాంచింగ్స్ వాటా 25 శాతం నుంచి 23 శాతానికి క్షీణించాయి.


**ప్రీమియం యూనిట్లు తక్కువే..**

ఇన్వెంటరీలో ప్రీమియం ఇళ్ల వాటా కాస్త తక్కువగానే ఉన్నాయి. రూ.1.2 కోట్ల ధర ఉన్న గృహాలు 18,825 ఉన్నాయి. రూ.2.5 కోట్ల ధర ఉన్న యూనిట్లు 8,468, రూ.5 నుంచి రూ.10 కోట్ల ధర ఉన్న ఇళ్లు 1,628, రూ.10 నుంచి రూ.20 కోట్ల ధర ఉన్నవి 92, రూ.20 నుంచి రూ.50 కోట్ల ధర ఉన్న యూనిట్లు 158 ఉన్నాయి.

**38,403 ఇళ్ల విక్రయం..**

2025లో నగర నివాస మార్కెట్ స్థిరమైన వృద్ధిని నమోదు చేసింది. కస్టమర్లలో నమ్మకం, ధరల పెరుగుదల ఇందుకు ప్రధాన కారణం. గతేడాది హైదరాబాద్‌లో 38,403 ఇళ్లు అమ్ముడుపోయాయి. అంతకుముందు ఏడాది 2024తో పోలిస్తే ఇది 4 శాతం ఎక్కువ. ఇక, 2025లో నగరంలో కొత్తగా 40,737 యూనిట్లు లాంచింగ్ అయ్యాయి. ప్రాజెక్ట్ లాచింగ్స్ కంటే నిర్మాణంలో ఉన్న వాటిని పూర్తి చేయడం, నియంత్రణ పరిమితుల కారణంగా 2024 హెచ్-2తో పోలిస్తే లాచింగ్స్ 7 శాతం మేర క్షీణించాయి. 2025లో హైదరాబాద్ కార్యాలయ సముదాయాలు వార్షిక లావాదేవీలు 1.14 కోట్ల చ.అ.లు జరిగాయి. గతేడాదితో పోలిస్తే 10 శాతం ఎక్కువ. అయితే ఆఫీసు స్పేస్ సప్లై పరిమితంగా ఉన్నప్పటికీ స్థిరమైన వృద్ధి రేటు కారణంగా లావాదేవీలు పెరిగాయి.





# ఇండోనేషియాలో విమానం గల్లంతు

**జకార్తా:** ఇండోనేషియాలో శనివారం 11 మందితో వెళ్తున్న ఓ ప్యాసింజర్ విమానం రాడార్ నుంచి అదృశ్యమైంది. జావా ద్వీపం నుంచి సులవేసి ద్వీపానికి వెళుతున్న ఈ విమానం పర్వత భూభాగానికి చేరుకోగానే గ్రౌండ్ కంట్రోల్ తో సంబంధాన్ని కోల్పోయింది. ఈ విమానంలో 8 మంది సిబ్బంది, ముగ్గురు ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. విమానం ఆచూకీ కోసం సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించారు. విమానంలోని ప్రయాణికులు సజీవంగా ఉన్నారా లేదా చనిపోయారా అన్నది ఇంకా అధికారికంగా ధృవీకరణ జరగలేదు. ప్రమాదం తర్వాత విలేకరుల సమావేశంలో ఇండోనేషియా ప్రభుత్వ మంత్రి మాట్లాడుతూ.. తమ దేశ సముద్ర వ్యవహారాలు, మత్స్య మంత్రిత్వ శాఖకు చెందిన ముగ్గురు ఉద్యోగులు విమానంలో ఉన్నారని చెప్పారు. వారు ఈ ప్రాంతంలోని వనరులపై వైమానిక నిఘా నిర్వహించేందుకు వెళ్తున్నారని వెడించారు. గల్లంతైన టర్బోప్రాప్ ఏటీఆర్ 42500 విమానం ఇండోనేషియా ఎయిర్ ట్రాన్స్ పోర్ట్‌కు చెందినది. రవాణా మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఎండా పూర్నామా సారీ ప్రకారం, మారోస్ జిల్లాలోని లియాంగ్‌లియాంగ్ ప్రాంతంలో మధ్యాహ్నం 1:17 గంటలకు (05:17 GMT) విమానం చివరిసారిగా రాడార్లో కనిపించింది. ల్యాండింగ్ కు ముందు, అప్రోచ్ అలైన్‌మెంట్‌ను సరిచేయాలని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ విమానాన్ని ఆదేశించిందని చెప్పారు. కొద్దిసేపటికే రేడియో కాంటాక్ట్ తెగిపోయింది. విమానం గల్లంతయిన ప్రాంతం కొండ, దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో ఇక్కడికి చేరుకోవడం రెస్క్యూ బృందాలకు పెద్ద సవాలుగా మారింది. సెర్చ్ ఆపరేషన్ కోసం హెలికాప్టర్లు, డ్రోన్లు, వైమానిక దళానికి చెందిన గ్రౌండ్ యూనిట్లను మోహరించారు. దక్షిణ సులవేసి హసనుద్దీన్ సైనిక కమాండర్ మేజర్ జనరల్ బంగున్ న్వోకో ఈ విషయాన్ని ధృవీకరించారు. ఇంతలో, మౌంట్ బులుస్రాంగ్ ప్రాంతంలో ట్రెక్కింగ్ చేస్తున్న కొంతమంది హైకర్లు పర్వతంపై చెల్లాచెదురుగా ఉన్న శిథిలాలు, విమానం లాంటి లోగో, మంటలను చూసినట్లు చెప్పారు. ఈ సమాచారాన్ని నిర్ధారించడానికి సహాయక బృందాలు సంఘటనా స్థలానికి చేరుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని మేజర్ జనరల్ నవోకో తెలిపారు. సంఘటన జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో మేఘాలు ఉన్నాయని, అయితే దృశ్యమానత 8 కిలోమీటర్ల దూరంలో ఉందని అధికారులు తెలిపారు.

# చందమామను చుట్టొచ్చేలా...



## ఆర్టెమిస్-2 మిషన్‌కు రంగం సిద్ధం

లాంచ్ ప్యాడ్‌కు చేరిన భారీ రాకెట్.. అన్నీ కుదిరితే ఫిబ్రవరి 6న ఆర్టెమిస్-2 ప్రయోగం
విజయవంతమైతే చంద్రునిపైకి వెళ్లనున్న ఆర్టెమిస్-3 మిషన్.. ఒకట్రెండేళ్లు పట్టే అవకాశం

మనిషి చివరిసారిగా చంద్రునిపై దిగి 50 ఏళ్లు దాటింది. అర్ధ శతాబ్ది సుదీర్ఘ విరామం అనంతరం మరోసారి ఆ ఫీట్‌ను పునరావృతం చేసేందుకు అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా చేపట్టిన ఆర్టెమిస్ మిషన్ శరవేగంగా ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా ఆర్టెమిస్-2 స్పేస్ లాంచ్ సిస్టమ్ (ఎస్ఎల్ఎస్) రాకెట్ శనివారం కెన్నెడీ స్పేస్ సెంటర్‌లోని లాంచ్ ప్యాడ్‌కు చేరింది. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే ఫిబ్రవరి 6న ఆర్టెమిస్-2 ప్రయోగం జరగనుంది. దీనిద్వారా నలుగురు వ్యోమగాములు ఓరియాన్ స్పేస్ క్యాప్సూల్‌లో చంద్రుని చుట్టూ పరిభ్రమించి రానున్నారు. అమెరికాకు చెందిన నాసా కమాండర్ రీడ్ వైజ్‌మన్, పైలట్ విక్టర్ గ్లోవర్, మిషన్ స్పెషలిస్ట్ క్రిస్టినా కోచ్, కెనడా అంతరిక్ష పరిశోధన సంస్థకు చెందిన జెరెమీ హన్సెన్ ఈ మిషన్‌లో భాగస్వాములు. ఓరియాన్ క్యాప్సూల్ భూ దిగువ కక్ష్యను దాటుకుని చంద్రుని చుట్టూ ఓ రౌండ్ కొట్టి భూమికి 10 రోజుల అనంతరం తిరిగి వస్తుంది. తద్వారా వ్యోమగాములు చంద్రునిపై దిగేందుకు పూర్తిస్థాయిలో రంగం సిద్ధం చేస్తుంది. అనంతరం ఆర్టెమిస్-3 మిషన్‌లో భాగంగా వ్యోమగాములను చంద్రునిపై దింపాలన్నది నాసా లక్ష్యం. ఆర్టెమిస్-2 ఫలితాన్ని బట్టి 2027లో గానీ, 2028లో గానీ ఈ మిషన్‌ను చేపట్టే అవకాశముంది. నాసా చివరిసారిగా 1972లో అపోలో 17 మిషన్‌లో భాగంగా చంద్రునిపైకి వ్యోమగాములను పంపింది. ఆర్టెమిస్-2 ఎస్ఎల్ఎస్ రాకెట్ ఎత్తు ఏకంగా 100 మీటర్లు కావడం విశేషం. ఇక దీని బరువు 5,000 టన్నులు!

# భయంగా బతికాం





**న్యూఢిల్లీ:** ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉద్విగ్న పరిస్థితులు కనిపించాయి. ఇరాన్ నుంచి క్షేమంగా తిరిగివచ్చిన తమ కన్నబిడ్డలను చూసి తల్లిదండ్రులు భావోద్వేగానికి గురయ్యారు. ఆనందభాష్పాలతో స్వాగతం పలికారు. ఆత్మీయులు, కుటుంబ సభ్యుల కోసం పెద్ద సంఖ్యలో జనం ఎయిర్‌పోర్టుకు తరలిచ్చారు. ఇరాన్‌లో కొన్ని రోజులుగా ప్రజల ఆందోళనలు, హింసాకాండ కొనసాగుతుండడం, శాంతి భద్రతలు దిగజారుతుండడంతో అక్కడున్న భారతీయులు కమర్షియల్ విమానాల్లో శుక్రవారం అర్ధరాత్రి స్వదేశానికి చేరుకున్నారు. ఇరాన్ నుంచి తిరిగిరావాలని భారత ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే. భారతీయ విద్యార్థులు, పర్యాటకులు, వ్యాపారులు, పవిత్ర క్షేత్రాల దర్శనానికి వెళ్లిన భక్తులు ఇరాన్‌లో పెద్ద సంఖ్యలో ఉంటున్నారు. వారు స్వదేశానికి తిరిగిరావడానికి భారత విదేశాంగ శాఖ, టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం సహకరించాయి. అతిత్వరలో మరికొందరు భారతీయులు ఇరాన్ నుంచి తిరిగి రానున్నట్లు సమాచారం.

**వ్యవస్థలు స్తంభించిపోయాయి**

ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న తర్వాత పలువురు తమ భయానక అనుభవాలను వ్యక్తంచేశారు. ఇరాన్‌లో అక్షరాలా యుద్ధ వాతావరణమే నెలకొందని వెల్లడించారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రతిక్షణం భయంభయంగా బతికామని అన్నారు. అక్కడ పరిస్థితులు నానాటికీ భీకరంగా మారుతున్నాయని, బయటకు వెళితే ప్రాణాలతో తిరగి వస్తామన్న గ్యారంటీ లేదని తెలిపారు. వ్యవస్థలన్నీ దాదాపు స్తంభించిపోయాయని, ఇంటర్నెట్ సేవలను ఆపేశారని, ఫోన్లలో మాట్లాడుకొనే అవకాశం కూడా లేదని పేర్కొన్నారు. అక్కడ ఆందోళనలు ఉధృతంగా జరుగుతున్నాయని, ఎక్కడ చూసినా అశాంతి కనిపిస్తోందని వివరించారు.

**నిత్యం భయంగా బతకాల్సి వచ్చింది**

''నెల రోజుల క్రితం ఇరాన్ వెళ్లాం. కానీ, రెండు వారాల క్రితమే సమస్యలు మొదలయ్యాయి. బయటకు వెళితే నిరసనకారులు అడ్డుకొనేవారు. మా వాహనాన్ని ముందుకు వెళ్లనిచ్చేవారుకాదు. చేసేది లేక మా నివాసానికి తిరిగి వచ్చేవాళ్లం. ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. ఎప్పుడు ఎక్కడేం జరుగుతోందో తెలిసేది కాదు. మా క్షేమ సమాచారాలను ఇండియాలోని కుటుంబ సభ్యులకు చేరవేసే అవకాశం కూడా దక్కలేదు. నిత్యం భయంగా బతకాల్సి వచ్చింది. అది నిజంగా చాలా కష్టమైన సమయం. మొత్తానికి భారత ఎంబసీ సహకారంతో బయటపడ్డాం''అని ఇరాన్ నుంచి వచ్చిన ఓ వ్యక్తి చెప్పారు.

**సొంత ఖర్చుతోనే వచ్చా..**

''నేను ఇరాన్‌లో షిరాజ్ నగరంలో ఉన్న మెడికల్ కాలేజీలో చదుకుంటున్నా. కానీ, ఇంటర్నెట్ సదుపాయం లేక చాలా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. అసలేం జరుగుతోందో తెలిసేదికాదు. భారత ప్రభుత్వ సూచనతో స్వదేశానికి తిరిగివచ్చా. నేను సొంత ఖర్చుతోనే వచ్చా. ప్రభుత్వం మాకోసం ప్రయాణ ఏర్పాట్లు చేయలేదు''అని ఓ వైద్య విద్యార్థిని తెలియజేశారు.



# 1 బిలియన్ వ్యూస్ దాటేసిన తమన్నా ఐటం సాంగ్..

ఓ పక్క సినిమాలు చేస్తూనే మరోపక్క ఐటం సాంగ్స్‌తో వైరల్ అవుతోంది తమన్నా భాటియా. అలా ఆమె స్పెషల్‌గా స్టెప్పులేసిన పాట ఒకటి వన్ బిలియన్ వ్యూస్ వ్యూస్ దాటింది. అదే 'స్త్రీ 2' మూవీలోని 'ఆజ్ కీ రాత్'. ఈ విషయాన్ని మిల్కీబ్యూటీ సోషల్ మీడియా వేదికగా వెల్లడిస్తూ అందరికీ కృతజ్ఞతలు తెలిపింది. 'ఫస్ట్ వ్యూ నుంచి 1 బిలియన్ (100 కోట్ల) వరకు.. మీ ప్రేమకు థాంక్స్' అని రాసుకొచ్చింది.

**సినిమా**

తమన్నా 2005లో హీరోయిన్‌గా కెరీర్ మొదలుపెట్టింది. శ్రీ మూవీతో తెలుగులో ఎంట్రీ ఇచ్చింది. హ్యాపీ డేస్‌తో గుర్తింపు తెచ్చుకుంది. 100% లవ్, బద్రీనాథ్, రచ్చ, ఎందుకంటే ప్రేమంట, ఆగడు, బాహుబలి, ఎఫ్ 2, ఎఫ్ 3 వంటి పలు సినిమాల్లో యాక్ట్ చేసింది. చివరగా ఓదెల 2 మూవీలో నటించింది. ప్రస్తుతం హిందీలోనే మూడు సినిమాలు చేస్తోంది.

**ఐటం సాంగ్‌తో మరింత క్రేజ్**

అల్లుడు శీను మూవీలో 'రావే నా లబ్బర్ బొమ్మ' అనే ఐటం సాంగ్‌లో తొలిసారి స్టెప్పులేసింది. జై లవకుశలో 'స్వింగ్ జర', సరిలేరు నీకెవ్వరులో 'డాంగ్ డాంగ్', జైలర్‌లో 'నువ్వు కావాలయ్యా..', స్త్రీ 2లో 'ఆజ్ కీ రాత్', రైడ్ 2లో 'నషా' వంటి ఐటం సాంగ్స్‌తో తమన్నా ఫుల్ పాపులర్ అయిపోయింది.



# ప్రేమలో రుక్మిణి వసంత్

కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ ప్రేమలో ఉన్నట్లు సోషల్‌మీడియాలో వైరల్ అవుతుంది. ఈమేరకు పలు వెబ్‌సైట్లు కూడా నిజమేనంటూ పలు ఫోటోలను షేర్ చేస్తున్నాయి. అయితే, ఇందులో ఎంతమాత్రం నిజమనేది తెలియాలంటే ఈ బ్యూటీ వివరణ ఇస్తే తేలుతుంది. నెట్టింట ఇలాంటి వార్తలు సహజంగానే కనిపిస్తూ ఉంటాయి. అయితే, ఫైనల్‌గా వాటిలో కొన్ని నిజం అయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలోనే రుక్మిణి వసంత్ లవ్ ట్రాక్ గురించి ట్రెండ్ అవుతుంది. కాంతార సినిమాతో పాన్ ఇండియా రేంజ్‌కు రుక్మిణి చేరుకుంది. దీంతో యశ్ భారీ బడ్జెట్ మూవీ టాక్సిక్‌లో కూడా ఆమె భాగమైంది. ఆపై ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ మూవీతో పాటు పలు ప్రాజెక్ట్‌లు లైన్‌లో ఉన్నాయి. ఇలాంటి సమయంలో రుక్మిణి తన ప్రాణ స్నేహితుడు సిద్ధాంత్‌తో డేటింగ్ చేస్తోందని సోషల్‌మీడియాలో వైరల్ అవుతుంది. అతనొక పాపులర్ ఫోటోగ్రాఫర్ అని కూడా ప్రచారంలో ఉంది. వారిద్దరి ఫోటోలు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. కానీ, ఈ అంశం గురించి వారిలో ఎవరూ స్పందించలేదు. సోషల్ మీడియాలో ధృవీకరించని ఇలాంటి పుకార్లు వైరల్ అవుతూనే ఉంటాయి. చాలా సార్లు, అవి నిజమవుతున్నాయి. కొన్నిసార్లు, అవి అబద్ధాలుగా మిగిలిపోవచ్చు కూడా.. ప్రస్తుతానికి, కొనసాగుతున్న ఈ రూమర్ నిజమో కాదో స్పష్టత లేదు.

# ప్రముఖ డైరెక్టర్ కొత్త అపార్ట్ మెంట్



సెలబ్రిటీలు ఎప్పటికప్పుడు ఖరీదైన కార్లు కొనుగోలు చేయడం, రియల్ ఎస్టేట్ వంటి వాటిలో పెట్టుబడులు పెట్టడం సర్వ సాధారణం. ఇందులో భాగంగానే.. ప్రముఖ బాలీవుడ్ డైరెక్టర్ కరణ్ జోహార్ ముంబైలోని ఖార్ ప్రాంతంలో ఒక కొత్త అపార్ట్‌మెంట్ కొనుగోలు చేశారు. ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ పత్రాల ప్రకారం.. బాలీవుడ్ చిత్రనిర్మాత కరణ్ జోహార్ కొనుగోలు చేసిన కొత్త అపార్ట్‌మెంట్ ధర రూ. 8.05 కోట్లు. ఇది పాలి వింటేజ్ భవనంలో 1,060 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. ఐదవ అంతస్తులోని అపార్ట్‌మెంట్‌ను రెండు కార్ పార్కింగ్ స్థలాలతో పాటు కొనుగోలు చేశారు. దీనికోసం రూ. 48 లక్షల స్టాంప్ డ్యూటీ, రూ. 30,000 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించారు. ఈ లావాదేవీ నవంబర్‌లో జరిగినట్లు సమాచారం. ఖార్‌లో పాలి వింటేజ్ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేసిన లెవల్ 6 అనే కంపెనీ ద్వారా ఈ అపార్ట్‌మెంట్‌ను కరణ్ జోహార్ కొనుగోలు చేశారు. ఈ విషయాన్ని లెవల్ 6 గ్రూప్ చీఫ్ ప్రమోటర్ ప్రీతేష్ సంఘ్వి ధృవీకరించారు. ఈ కొత్త అపార్ట్‌మెంట్ మాత్రమే కాకుండా.. కరణ్ జోహార్ బాంద్రాలోని కార్టర్ రోడ్‌లోని ది రెసిడెన్సీలో సముద్రానికి ఎదురుగా ఉన్న పెద్ద డ్యూప్లెక్స్ కలిగి ఉన్నారు. అదే విధంగా 8,000 చదరపు అడుగుల పెంట్‌హౌస్‌ను 2010లో దాదాపు రూ. 32 కోట్లకు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఇందులో ఒక ప్రైవేట్ టెర్రస్ & గౌరీ ఖాన్ రూపొందించిన నర్సరీ ఉన్నాయి. ఢిల్లీలోని మెహ్రౌలిలో కూడా ఈయనకు ఆస్తులు ఉన్నట్లు తెలుస్తోంది.

# బాలీవుడ్‌లో తగ్గిన అవకాశాలు.. మతం చూసి వెనకడుగు!

సంగీత ప్రపంచంలోనే అగ్రజుడు ఏఆర్ రెహమాన్. కోలీవుడ్, టాలీవుడ్, బాలీవుడ్.. ఇలా అన్ని భాషల్లోనూ తన సత్తా చూపించాడు. పుట్టుకతోనే హిందూ అయిన ఇతడు తర్వాత ముస్లిం మతానికి మారిపోయాడు. అయితే తాను ముస్లిం అవడం వల్ల బాలీవుడ్‌లో సరైన అవకాశాలు రాలేదంటూ అతడు చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

**ఔట్ సైడర్**

తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఏఆర్ రెహమాన్ మాట్లాడుతూ.. రోజా, బాంబే, దిల్‌సే వంటి హిట్ సినిమాలకు సంగీతం అందించినప్పటికీ నేను బాలీవుడ్‌లో ఔట్‌సైడర్ (ఇండస్ట్రీలో ఎటువంటి బ్యాక్‌గ్రౌండ్ లేని వ్యక్తి)లానే ఫీల్ అయ్యేవాడిని. కానీ తాల్ సినిమా పాటలు అందరి ఇంట్లోకి చేరాయి. ఇప్పటికీ ఎంతోమంది ఉత్తరాదివాళ్లు ఆ మూవీ పాటలు వింటూనే ఉంటారు. ఎందుకంటే అందులో కొంత పంజాబీ, కొంత హిందీ మ్యూజిక్ మిక్స్ అయి ఉంటుంది.

**8 ఏళ్లుగా తగ్గిన అవకాశాలు**

అప్పుడు నాకు పంజాబీ సంగీతంపై మరింత ఆసక్తి కలిగింది. అలా సుక్వీందర్ సింగ్‌ను కలిశాను. తనతో కలిసి చేసిన 'చయ్య చయ్య', 'జై హో..' పాటలు ఎంత ఆదరణ పొందాయో మీ అందరికీ తెలిసిందే. అయితే ఎనిమిదేళ్లుగా నాకు బాలీవుడ్‌లో అవకాశాలు తగ్గాయి. బహుశా దీనికి ఇండస్ట్రీలో మారిన పవర్ షిఫ్ట్ ఒక కారణమైతే.. నా మతం కూడా మరో కారణం కావొచ్చు. ఏదేమైనా నాకు నా కుటుంబానితో గడిపేందుకు సమయం దొరికిందనుకుంటాను.

**అవే నా దగ్గరకు..**

అయినా పనికోసం నేను పాకులాడటం లేదు. పనే నా దగ్గరకు రావాలని అనుకుంటాను. నా వృత్తిపట్ల నాకున్న నిబద్ధతే నాకు అవకాశాలు తెచ్చిపెడుతుందని భావిస్తున్నాను అని చెప్పుకొచ్చాడు. రెహమాన్ చేసిన ఈ వ్యాఖ్యలపై తీవ్ర దుమారం చెలరేగుతోంది. మతమే అడ్డంకైతే ఇండస్ట్రీలో ఇన్ని అవకాశాలు వచ్చేవే కాదని పలువురు సోషల్ మీడియా వేదికగా దుమ్మెత్తిపోస్తున్నారు. రామాయణం మూవీలో ఛాన్స్ నీ మతం చూసే ఇచ్చారా? అని మండిపడుతున్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com